## తమిళనాడులో సర్ ప్రక్రియ పూర్తి

**రాష్ట్రంలో 74 లక్షల మంది ఓటర్ల తొలగింపు**
**తుది జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం**

చెన్నై,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): తమిళనాడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ పూర్తికావడంతో తుది జాబితాను


మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

**ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత**
**కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గం సుగమం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 24 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 350 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ విశ్వావసు నామ సమ్వత్సర ఫాల్గుణ మాసం, తిథి: శుక్ల పక్ష సప్తమి - ఫిబ్రవరి 23 ఉ. 09:09 నుండి ఫిబ్రవరి 24 ఉ. 07:02, శుక్ల పక్ష అష్టమి (తిథి క్షయ) - ఫిబ్రవరి 24 ఉ. 07:02 నుండి ఫిబ్రవరి 25 ఉ. 04:51

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# మెట్రో ప్రభుత్వపరం!

## ఎల్ అండ్ టీ నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం

- మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు
- స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం
- మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం
- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్
- ఖమ్మం జిల్లాలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు
- మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు
- అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు
- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- **తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు**

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో హైదరాబాద్ మెట్రో భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఎల్ అండ్ సంస్థ ఆధ్వర్యంలో ఉన్న మెట్రో ఫేజ్-1 నిర్వహణను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా, అంటే మార్చి 31, 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ఐడీబీఐ అందించిన ఆర్థిక నివేదికలు, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఇచ్చిన సాంకేతిక నివేదికలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.**

హైదరాబాద్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే పక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ



బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు. దీనికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించ గత ఏడాది సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్‌అండ్‌టీకి చెల్లించేలా.. రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన పక్రియ మొదలైంది.

మిగతా 2లో..

## వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

**గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు**



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణెళి ధ్యేయంగా

మిగతా 12లో..

# తిక్క కుదిరింది

## దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

## సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం

## నేటి నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి

## అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల



వాషింగ్టన్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను

మిగతా 12లో..



# హైదరాబాద్ కు మరో గ్లోబల్ సంస్థ..

**నానక్‌రాంగూడలో ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్**

**దాదాపు 1200 మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు**

హైదరాబాద్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ బీమా సంస్థ హార్ట్ ఫోర్డ్ సుమారు 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. దాదాపు 1200 మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ సెంటర్ హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తీసుకురానుందని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నూతన ఆవిష్కరణలకు ఊతమిచ్చే గ్లోబల్ ఇన్నోవేషన్

మిగతా 12లో..

## వికసిత బెంగాల్ బాధ్యత నాది

**ఆందోళన కలిగించేలా బెంగాల్లో చొరబాట్లు**

**బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం**

**బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు జరుగ నున్నాయని, భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని

మిగతా 2లో..

**తెలంగాణ టీజీ ఎడ్‌సెట్**

# నోటిఫికేషన్ విడుదల

## 23నుంచి ఎప్రిల్ 15 వరకు దరఖాస్తులకు అవకాశం

## మే 12న తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక టిజి ఎడ్‌సెట్-2026 నోటిఫికేషన్‌ను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్ష నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన కేయూ, దరఖాస్తుల పక్రియ నుంచి ఫలితాల విడుదల వరకు పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దీని ప్రకారం ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండగా, అభ్యర్థులు ఏప్రిల్ 15వ తేదీ వరకు

మిగతా 2లో..

**రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు**

# సిద్ధంకండి

**రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి**

## దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం అవుతుంది

## డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటీ సీఎం భట్టి

వికారాబాద్, ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక

మిగతా 2లో..



## గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

**ప్రాజెక్ట్ ఆలస్యానికి అదే కారణం**

**సచివాలయంలో సమీక్షించిన ఉత్తమ్, పొన్నం**

**హైదరాబాద్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి):** అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల గౌరవెల్లి ప్రాజెక్టు..ఆలస్యం అవుతుందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై

మిగతా 12లో..

## మాజీ రైల్వేమంత్రి ముకుల్ రాయ్ మృతి

**కోల్‌కతా,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి):** మాజీ రైల్వే మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు ముకుల్ రాయ్ మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున 1:30 గంటలకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. రాయ్ మతిమరుపు వ్యాధితో బాధపడుతున్నారు. అనేక అనారోగ్యాలతో బాధపడుతున్న

మిగతా 12లో..

# పలు జిల్లాల్లో వడగళ్ల వాన

- బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం
- పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం
- హైదరాబాద్‌లో పలుచోట్ల మోస్తరు వర్షం
- పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం
- పంటలకు తీవ్రంగా నష్టంతో రైతుల ఆందోళన



హైదరాబాద్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం అకస్మాత్తుగా వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.. వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సిద్దిపేట జిల్లా, నిర్మల్ జిల్లాల్లో వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా, విద్యుత్ సరఫరాకి కూడా అంతరాయం కలిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో వడగళ్ల వాన తీవ్రంగా కురిసింది. భారీ గాలులు, వడగళ్ల కారణంగా

మిగతా 2లో..

# సంపాదకీయం

## మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే– పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాస్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగుతున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 – 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే– తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 – 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

## వికసిత బెంగాల్ బాధ్యత నాది

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు. బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమానికి కట్టుబడి కేంద్రం ముందుకు వెళ్తోందన్నారు. 'జన్–ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు.

రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు

# సిద్ధంకండి




మొదటిపేజీ తరువాయి..

ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమంలో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒకవైపు, సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలించాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని ఃఐ మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశంలో అంటరాని తనం నిర్మూలనకు 1049లో ఆర్టికల్ 17 ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పూర్తిగా అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయ కరణ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్రం లభించిందని తద్వారా సామాజిక వివక్షను ఎదుర్కొనేందుకు చేయూత లభించిందని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ టీజీ ఎడ్‌సెట్

## నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఎటువంటి అపరాధ రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. గడువు ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల సౌకర్యార్థం అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును అధికారులు కల్పించారు. రూ. 250 ఫైన్‌తో ఏప్రిల్ 23 వరకు, రూ. 500 ఫైన్‌తో ఏప్రిల్ 27 వరకు , రూ. 1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను అనుమతించనున్నారు. ఇక పరీక్షా నిర్వహణ విషయానికి వస్తే, మే 12వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థుల సంఖ్యను బట్టి ఉదయం , సాయంత్రం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష పూర్తయిన మూడు రోజుల్లోనే అంటే మే 15న అధికారులు ప్రాథమిక కీని విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించిన అనంతరం, మే 30వ తేదీన తుది ఫలితాలను వెల్లడించనున్నారు. బీఈడీ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి.

## పలు జిల్లాల్లో వడగళ్ల వాన

మొదటిపేజీ తరువాయి..

పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, ఇతర వాణిజ్య పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు ఒక్కసారిగా నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలుల తీవ్రతకు చెట్లు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాగే సిద్దిపేట, దుబ్బాక పట్టణాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో పలు రహదారులు జలమయ మయ్యాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ వర్షాలతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరుగుతండగా.. ఒక్కసారిగా వడగళ్ల వాన, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అయితే రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, కూరగాయల పంటలు, ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వడగళ్ల వర్షంతో పంటలు నేలకూలిపోయాయి. అలాగే మరోవైపు ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. నష్టాలను అంచనా వేయడానికి సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్నారు. రైతులకు నష్టం జరిగిన ప్రాంతాల్లో నివేదికలు సేకరిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భాగ్యనగరంలో పలుచోట్ల వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వరకు భానుడు తన ప్రతాపం చూపినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మబ్బుపట్టి చల్లని గాలులు వీచడంతో నగరంలో ఆహ్లాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. చాలా రోజుల తర్వాత కురిసిన చిరు జల్లులు భాగ్యనగరాన్ని మురిపించాయి. ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతున్న తరుణంలో హైదరాబాద్ నగర ప్రజలను వరుణుడు పలకరించాడు.

## మెట్రో ప్రభుత్వపరం!

మొదటిపేజీ తరువాయి..

మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు లో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి.

## తమిళనాడులో సర్ ప్రక్రియ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల సంఘం సోమవారంనాడు విడుదల చేసింది. సవరించిన జాబితా కింద రాష్ట్రంలోని 74 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి ఈసీ తొలగించింది. మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్ల బాజితాలో చోటుచేసుకున్నారు. ఎస్ఐఆర్ పక్రియకు ముందు 6.41 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. సోమవారంనాడు చెన్నైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తమిళనాడు చీఫ్ ఎలక్షన్ అధికారి అర్చనా పట్నాయక్ ఈ జాబితాను విడుదల చేశారు. తాజా జాబితాలో 5.67 కోట్ల మంది ఓటర్లు నమోదు కాగా, వీరిలో 2.77 కోట్ల మంది పురుషులు, 2.89 కోట్ల మంది మహిళలు 7,617 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ÷–లకెయిమ్‌లు, అబ్జెక్షన్ పీరియడ్‌లో దాఖలు చేసిన దరఖాస్తులను సమీక్షించి మార్పులు చేసినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. 2025 డిసెంబర్ 19 నుంచి 2026 జనవరి 30 వరకూ ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాల్సిందిగా 4.38 లక్షల అప్లికేషన్లు వచ్చాయని, వీటిలో 4.23 లక్షల ఎంట్రీలను వెరిఫికేషన్ అనంతరం తుది ఓటర్ల జాబితా నుంచి తొలగించామని పేర్కొంది. ఃూగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ వేసవి సీజన్‌లోనే జరగనున్నాయి. కేరళ, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికలు కూడా ఇదే పీరియడ్‌లో జరగాల్సి ఉన్నాయి.

## సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది.తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది. దీంతో కమిషన్ ఏర్పాటును సుప్రీం సమర్థించింది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న 7వ డివిజన్ కార్పొరేటర్ రవీందర్



**మంచిర్యాల, 23, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలను కార్యరూపంలో పెట్టడంలో 7వ డివిజన్ కార్పొరేటర్ ఎల్పుల రవీందర్ ముందడుగు వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన రవీందర్, ఎన్నికల సమయంలో స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు ఆడపడుచుల వివాహ సందర్భంలో మేనమామ కట్నంగా రూ.5,016 అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు, కార్పొరేటర్‌గా గెలిచిన అనంతరం జరిగిన మొట్టమొదటి వివాహ కార్యక్రమంలో శ్రీమతి శ్రీ సిద్ధన భీమక్క - కీర్తిశేషులు చిన్నయ్య దంపతుల కుమార్తె సృజన వివాహానికి మేనమామ కట్నంగా రూ.5,016 లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు కార్పొరేటర్ రవీందర్‌ను స్థానికులు ప్రశంసలతో ముంచెత్తారు. తాను ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ ఈ సందర్భంగా తెలిపారు.

# దోపిడి పాలనకు గోరి కట్టి, 'దున్నేవానికే భూమి' నినాదాన్ని ప్రజలకు అందించినవి కమ్యూనిస్టులే

**- డి. బ్రహ్మానందం, సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కోల్‌బెల్ట్ కార్యదర్శి**




**మంచిర్యాల, 23,ఫిబ్రవరి, (ప్రజా జ్యోతి) :** నిజాం సర్కారు నిరంకుశ దోపిడి పాలనకు గోరి కట్టి, "దున్నేవానికే భూమి" వంటి విప్లవాత్మక నినాదాలను ప్రజలకు అందించిన ఘనత కేవలం కమ్యూనిస్టులదేనని సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కోల్‌బెల్ట్ కార్యదర్శి డి. బ్రహ్మానందం అన్నారు. పేదరిక నిర్మూలన, సమాజ వికాసం, దేశ అభివృద్ధి భూ సమస్య పరిష్కారంతోనే సాధ్యమని కమ్యూనిస్టు ఉద్యమం ప్రజలకు స్పష్టంగా చాటిందన్నారు.

సోమవారం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 27న హైదరాబాద్‌లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని పోస్టర్లను విడుదల చేసినట్లు తెలిపారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ నెల 27న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ 1925లో తొలి మహాసభను నిర్వహించి నేటికి వందేళ్లు పూర్తయ్యాయని గుర్తు చేశారు. బ్రిటిష్ వలస పాలకులు, ఫ్యూడల్ ప్రభువులు, సంస్థానాధిపతులు దేశాన్ని నిరంకుశంగా పాలిస్తున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు ఎర్రజెండాగా పరిచయమై, స్వాతంత్ర్యం--స్వేచ్ఛ కోసం నినాదాలు ఇచ్చిందన్నారు. అనంతర కాలంలో "దున్నేవానికే భూమి" అనే విప్లవ నినాదంతో భూమి సమస్యను ప్రధాన అజెండాగా తీసుకొని భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను పోరాటంలోకి దింపి విజయాలు సాధించిందన్నారు. ముంబై, కాన్పూర్, మీరట్ వంటి పారిశ్రామిక కేంద్రాల్లో కార్మికుల హక్కుల కోసం కమ్యూనిస్టులు తీవ్రంగా పోరాడారని తెలిపారు. యాజమాన్యాల దోపిడీ విధానాలకు ఎదురుగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి కార్మిక సంఘాలు ఏర్పాటు చేశారని, రైతులను సంఘటితం చేసి రైతాంగ పోరాటాలకు దిశానిర్దేశం చేశారని అన్నారు. విద్యార్థి సంఘాలు, సాహిత్య--సాంస్కృతిక సంఘాలు, మహిళా సంఘాలను ఏర్పాటు చేసి సమాజంలోని అన్ని వర్గాలను ఉద్యమబాట పట్టించారన్నారు. బ్రిటిష్ వలస పాలకులను దేశం నుంచి తరిమికొట్టేందుకు కమ్యూనిస్టులు విప్లవాత్మక పోరాటాలు సాగించారని, ఈ క్రమంలో పార్టీ తీవ్ర నిర్బంధాలు, అణిచివేతను ఎదుర్కొందని వివరించారు. మీరట్, కాన్పూర్ కుట్ర కేసులు, దేశ బహిష్కరణలు, తెలంగాణ ప్రాంతంలో పార్టీ నిషేధం వంటి దమనకాండలను కమ్యూనిస్టులు ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో 1946 నుంచి 1951 వరకు సాగిన చారిత్రాత్మక సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలన, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా లక్షలాది ప్రజలను కదిలించి, పది లక్షల ఎకరాలకు పైగా భూములను పేదలకు పంచిపెట్టి సుమారు 6 వేల గ్రామ స్వరాజ్యాలను నెలకొల్పిన ఘనత కమ్యూనిస్టులదేనని అన్నారు. ఈ మహత్తర పోరాటంలో 5 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది అమానుష హింసలకు గురయ్యారని గుర్తు చేశారు. ఇలాంటి గొప్ప చరిత్రను స్మరించుకుంటూ వందేళ్ల సభ ఈ నెల 27న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న నేపథ్యంలో, విప్లవ సానుభూతిపరులు, మేధావులు, న్యూ డెమోక్రసీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని డి. బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లకు అటవీ అడ్డంకులు

**- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సార్సాల గ్రామస్థులు**



**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** కాగజ్‌నగర్ మండలం కొత్త సార్సాల గ్రామ పంచాయతీకి చెందిన ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అటవీ శాఖ అధికారులు అడ్డుపడుతున్నారని ఆరోపిస్తూ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత 50 సంవత్సరాలుగా తాము అదే ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయనీయకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకం ద్వారా తమకు ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణం ప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం ఆలస్యం కావడంతో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, వెంటనే సమస్యను పరిష్కరించి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కొంతమంది గ్రామస్థులు మీడియాతో మాట్లాడుతూ, తాము చట్టబద్ధంగా నివసిస్తున్నామని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామస్థులు తమ సమస్యను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించి న్యాయమైన పరిష్కారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న మాజీ సర్పంచ్ యాదవ రావ్



- ఆదివాసుల కళను సాకారం చేసిన పార్టీలోనే కొనసాగుతాం
- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :** నెరడిగొండ మండలంలోని రోల్ మామడ మాజీ సర్పంచ్ హర్క యాదవ రావ్ ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో వారి అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు హర్క రాందాస్, మాడావి బాపురావ్, సుదర్శన్, హేమంత్ రావ్, రాములు, మెస్రం జంగు, జుగదిరావ్, దొందేరావ్, మాడావి మంతు, గెడం జైతూ, మానిక్రావ్, కోస్రావ్, శంబు తదితరులు మాజీ సర్పంచ్ యాదవ రావ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసుల కళను సాకారం చేసిన బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ తోనే ఉంటామని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అందరూ కలసికట్టుగా ఉండాలని, ఆదివాసుల ఎన్నో ఏండ్ల కళ మావ నాటే మావ రాజ్ కళను సాకారం చేసింది కేసీఆర్ అని అన్నారు. ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ మ్యూజియం ఏర్పాటు చేసి గౌరవించింది. కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ జహీర్, పండరీ, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

**ప్రజలు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి**




**ఖానాపూర్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :** ప్రజల ప్రాణ భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని ప్రారంభమైన రెండవ దశ "అరైవ్ అలైవ్ - 2026" కార్యక్రమం రెండవ రోజులో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో లేన్ డిసిప్లిన్ డ్రైవ్ దినంను నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు ఖానాపూర్ పట్టణంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టి, తప్పుగా ఓవర్‌టేకింగ్ చేస్తున్న వాహనదారులను గుర్తించి అవగాహన సోమవారం కల్పించారు. ఎడమ లేన్‌లోనే వాహనం నడపాల్సిన ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై వాహనదారులకు వివరించారు. రహదారి భద్రత అందరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. రోడ్డు ప్రమాదాల తగ్గింపే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ట్రాఫిక్ నియమాలను పాటించడంతో ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని పోలీసులు తెలిపారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఎస్సై రాహుల్ గైక్వాడ్ పోలీస్ సిబ్బంది ప్రజలకు తెలియజేశారు.

# నాగర్ కర్నూలు ఘటన నిందితుల అరెస్టు చేయాలి



**రజక కుటుంబంపై దాడికి నిరసనగా మంచిర్యాలలో ఆందోళన**

**మంచిర్యాల, 23, ఫిబ్రవరి(ప్రజా జ్యోతి) :** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా రజక కుటుంబంపై అతి దారుణంగా దాడి చేసి, రెండు నెలల పాపను కాలితో తన్ని హత్య చేసిన ఎనిమిది మంది రెడ్డి కులస్తులపై తక్షణమే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మంచిర్యాల జిల్లా జాతీయ బిసి హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద జేబుకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఘటనకు బాధ్యుడిగా పేర్కొన్న తుకారం రెడ్డిని సర్పంచ్ పదవి నుంచి తొలగించాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. రాష్ట్ర జనాభాలో కేవలం ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాలు, 56 శాతం ఉన్న బీసీల ఆగ్రహాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మృతి చెందిన చంద్రకళ కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, గజెల్లి వెంకటయ్య, తెలంగాణ రజక రిజర్వేషన్ పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి చంద్రమౌళి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు తంగళ్లపల్లి బాపు, షాకపూరి భీమ్సేన్, రాజన్న చారి, వేముల అశోక్, కీర్తి బిక్షపతి, కీర్తి రవి, అడ్వకేట్ కర్రే లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# భువనేశ్వర్‌లో అఖిల భారత సీనియర్ సిటిజెన్స్ 23వ మహాసభ ఘనంగా నిర్వహణ







**మంచిర్యాల, 23, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్లోని రైల్వే ఆడిటోరియంలో ఈ నెల 22, 23 తేదీలలో అఖిల భారత సీనియర్ సిటిజెన్స్ 23వ మహాసభ ఘనంగా జరిగింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1600 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరై విశేషంగా పాల్గొన్నారు. ప్రత్యేకంగా నేపాల్ రాజ్యానికి చెందిన ప్రతినిధుల హాజరు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మహాసభకు జాతీయ అధ్యక్షులు ఎం.కే. రైనా అధ్యక్షత వహించారు. ప్రముఖ ఎంపీ, బీజేపీ అధికారిక వక్త డా. సాంబిత్ పాత్రో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇతర ప్రముఖులు, జాతీయ స్థాయి నాయకులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.సాంబిత్ పాత్రో మాట్లాడుతూ, వయోవృద్ధుల న్యాయమైన అన్ని డిమాండ్లను పార్లమెంట్‌లో ప్రస్తావించి, ముఖ్యంగా రైల్వే రాయితీ పునరుద్ధరణ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం--2007ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, వికలాంగుల పరికరాలపై జీఎస్టీ తొలగించాలని, వయోవృద్ధుల కోసం ప్రత్యేక కమిషన్‌తో పాటు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. అలాగే రైల్వే ప్రయాణ రాయితీని తిరిగి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ రెండు రోజుల అఖిల భారత వయోవృద్ధుల సంక్షేమ సంఘ సమావేశంలో మంచిర్యాల జిల్లా నుంచి మంచిర్యాల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్, మంచిర్యాల సీనియర్ సిటిజన్ సంఘం సమాఖ్య తరఫున అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి ఏ.ఎం.ఎస్. రెడ్డి, ఉపాధ్యక్షులు రిక్కుల రాజా రెడ్డి, జన్నారం మండల అధ్యక్షులు గోపి సత్యనారాయణ, మాజీ కోశాధికారి కోయాల్కర్ నారాయణ, శ్రీనివాస రెడ్డిలు పాల్గొని సభను విజయవంతం చేశారు. వయోవృద్ధుల సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చకు దోహదపడిన ఈ మహాసభ విజయవంతంగా ముగిసింది.

# పసిపాప మృతి ఘటనకు కారణమైన కుల దురహంకారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంచిర్యాలలో నిరసన**



**మంచిర్యాల, 23, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పసికందు మృతికి కారణమైన కుల దురహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీసీ--బహుజన ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు పట్టుకున్న ఉద్యమకారులు నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జాతరకు వెళ్లిన రజక దంపతులు గణేష్--మౌనిక, మౌనిక తల్లి చెల్లెలుపై డబ్బులు ఇవ్వలేదనే కారణంతో ఆధిపత్య కులానికి చెందిన దురహంకారులు దాడి చేశారని, ఆ దాడిలో మౌనిక చేతుల్లో ఉన్న రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోయిందని వారు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నా, ఇప్పటివరకు నాగర్ కర్నూలు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోలేదని, ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదని వారు ఆరోపించారు. దేవుడి సన్నిధిలోనే దేవుడి బిడ్డలను విభజించే అమానవీయ కులవివక్ష నేటికీ కొనసాగుతుండటం ఆందోళనకరమని అన్నారు. ఈ దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ధర్మమే అమలవుతుందని, పాతకాలపు కుల ధర్మాలు మట్టిలో కలిసిపోయాయని గుర్తించాలని వారు పిలుపునిచ్చారు. కుల వివక్షను కట్టడి చేసినప్పుడే దేశం ముందుకు సాగుతుందని, ప్రజలంతా సమధర్మం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ ఘటనకు కారకులైన ఆధిపత్య కుల దురహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బహుజన ఐక్యవేదిక నాయకులు కామిల్ల జయరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు దేవి పోచయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూర్కె మోహన్, సింగరేణి ఐక్యవేదిక నాయకులు పెద్దపల్లి కోటిలింగం, సీనియర్ అడ్వకేట్ కర్రె లచన్న, సామాజిక ఉద్యమకారులు వేముల అశోక్, అన్నం రమేష్, తాడూరి పోచన్న, రామగిరి రాజన్న, బుస్సా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో పోలీస్ క్రీడాకారుల ప్రతిభ

**పతక విజేతలకు పోలీస్ కమిషనర్ అభినందనలు**



**మంచిర్యాల, 23, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో ఇటీవల నిర్వహించిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్రీడల్లో విజయం సాధించడం క్రమశిక్షణ, సమన్వయం, నిరంతర సాధన వల్లే సాధ్యమని అన్నారు. పోలీస్ అధికారులు విధులతో పాటు క్రీడలకు సమయం కేటాయించేందుకు శాఖ తరఫున పూర్తి స్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమన్నారు. క్రీడోత్సవాల్లో కాళేశ్వరం జోన్ నుంచి 150 మంది పోలీస్ క్రీడాకారులు పాల్గొనగా, అందులో 30 మంది 23 పతకాలు సాధించారు. వీటిలో 7 బంగారు, 8 వెండి, 8 కాంస్య పతకాలు ఉన్నాయి. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 15 మంది, ములుగు జిల్లా నుంచి 5 మంది, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి 6 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 4 మంది క్రీడాకారులు పతకాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ అభినందన కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐలు శేఖర్, పెద్దన్న, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలకు 825 కి.మీ పాదయాత్ర

- ఆరెగూడ యువకుల భక్తి సాహసం



**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి23 (ప్రజా జ్యోతి) :** కాగజ్‌నగర్ మండలం మోసం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెగూడ గ్రామానికి చెందిన చౌదరి లక్ష్మణ్ (48), భీమన్‌కార్ మంగాజి (36) తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం 825 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రకు పూనుకున్నారు. కష్టాలు తీరితే ఏడుకొండలపైకి పాదయాత్రగా వస్తామని మొక్కుకున్న వీరు, స్వామివారి కరుణతో మొక్కు నెరవేరిందని భావించి ఈ నెల 20న యాత్రను ప్రారంభించారు. గ్రామంలోని పోచమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించి బయలుదేరిన వారు, ఈస్గాం శివమల్లన్న ఆలయంలో బస చేసి యాత్ర కొనసాగించారు. నాలుగు రోజులలో మంచిర్యాల చేరుకుని, ప్రస్తుతం శ్రీరాంపూర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద విశ్రాంతి తీసుకుంటూ గూగుల్ మ్యాప్ ఆధారంగా పాదయాత్ర కొనసాగిస్తున్నారు. మంగాజి గతంలో పలుమార్లు తిరుమల వెళ్లిన అనుభవం కలిగి ఉండగా, లక్ష్మణ్‌కు ఇదే మొదటి పాదయాత్ర. 2004లో మొక్కుకున్న వాగ్దానాన్ని నెరవేర్చాలనే పట్టుదలతో ఈ సాహసయాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. వీరి యాత్ర విజయవంతంగా పూర్తై స్వామివారికి మొక్కులు తీర్చుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

**: తపస్ (టీపీయూఎస్)**



**మంచిర్యాల, 23, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** జూలై 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న పిఆర్సిని 53 శాతం ఫిట్మెంట్‌తో వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులకు తపస్ డైరీలను అందజేసిన సందర్భంగా తపస్ రాష్ట్ర సహాధ్యక్షులు బండి రమేశ్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఎదురుచూస్తున్న పిఆర్సి ఆలస్యం అన్యాయమని అన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల బేసిక్‌పై ఒక పాయింట్ ఐదు శాతం కాకుండా ప్రతి ఉద్యోగికి ఒకే విధంగా ప్రీమియం ఉండేలా నగదు రహిత వైద్యం అమలు చేయాలని కోరారు. పెన్షనర్లకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు వెంటనే అందించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర సేవా విభాగం కో కన్వీనర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బగ్గని రవికుమార్, ప్రధాన కార్యదర్శి భారతి అశోక్ తదితరులు పాల్గొని ప్రభుత్వంపై తమ డిమాండ్లను స్పష్టంగా వినిపించారు.



## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన





మాట్లాడారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో 7,228 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షల కోసం సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు నిర్బంధంగా, లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రశ్నపత్రాలు భద్రతతో తరలించాలని, కేంద్రాల్లో సెల్‌ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు, డీఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం చూపాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్



(స్థానిక సంస్థలు) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితరులతో కలిసి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 40 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను సమగ్రంగా పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి స్థాయిలో వచ్చిన ప్రజావాణి అర్జీలు, పెండింగ్ వినతులను సైతం వారం రోజుల్లో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులు వారంలోగా పరిష్కరించాలి

- భూ భారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి
- వారంలోగా "జీరో పెండెన్సీ" లక్ష్యంగా పని చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను రాబోయే వారంలోగా పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తహసీల్దార్లకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన




వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని మండలాల తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు. "జీరో పెండెన్సీ" లక్ష్యంతో పనిచేయాలని తెలిపారు. ఆన్‌లైన్ ఫైళ్లు, భౌతిక ఫైళ్ల సమన్వయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్య నాయక్, ఏఓ బాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మేరా జాతరలో జరిగిన కిరాతక ఘటనపై డిజిపికి ఫిర్యాదు

### - పసిప్రాణం బలి... పోలీసుల నిర్లక్ష్యంపై మండిపడ్డ మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మేరా జాతరలో చోటుచేసుకున్న అమానుష ఘటనపై మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, ఉపేందర్ చారి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, నేతలు స్వామి యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో సభ్య సమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశ, ప్రపంచ స్థాయిలో మంచి పేరు తెచ్చుకుందని, ఏ ఘటన జరిగిన వెంటనే నిందితులను అరెస్ట్ చేసే దృఢ నిబద్ధత ఉండేదని గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తారనే ఖ్యాతి ఉందన్నారు. ఇతర రాష్ట్రాల పోలీస్ అధికారులు కూడా తెలంగాణ విధానాలను ఆదర్శంగా తీసుకునే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం నేషనల్ క్రైమ్ రికార్డుల ప్రకారం రాష్ట్రంలో నేరాలు, ముఖ్యంగా మహిళలపై నేరాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

పసికందు మృతి... బాధితురాలి వేదన కుమ్మేరా జాతరలో రెండు నెలల పసికందును చేతిలో పట్టుకుని "కొట్టవద్దు" అని వేడుకున్న మహిళను గ్రామానికి చెందిన అగ్రకుల నాయకులు కాలితో తన్నడంతో శిశువు ఎగిరి బండరాయిపై పడి మృతి చెందిందని ఆరోపించారు. గుడికి సున్నం వేసిన విషయంపై



వాగ్వాదం పెరిగి దాడికి దారి తీసిందని తెలిపారు. అంతేకాకుండా బాధిత మహిళను గదిలోకి తీసుకెళ్లి శారీరక, మానసిక హింసకు గురిచేశారని పేర్కొన్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా ఫిర్యాదు స్వీకరించలేదని, దాడికి పాల్పడిన వారిని సంప్రదించి కౌంటర్ ఫిర్యాదు ఇవ్వాలని సూచించారని ఆరోపించారు. దీంతో బాధితులు భయాందోళనకు గురయ్యారని అన్నారు. పోలీస్ స్టేషన్ సీసీ కెమెరాలను పరిశీలించాలని, నిందితులను ఎందుకు వదిలేశారో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

"రక్షకులే భక్షకులా?"

కొంతమంది పోలీస్ అధికారులు ఇసుక వ్యాపారం, భూ సెటిల్‌మెంట్లలో జోక్యం చేసుకుంటూ అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. పేద ప్రజలకు అండగా ఉండాల్సిన పోలీస్ వ్యవహరించిన తీరు సమాజం గమనిస్తోందని, హత్య జరిగినా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. హత్య నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి, 24 గంటల్లో నిందితులను అరెస్ట్ చేయాలి, నిందితులకు సహకరించిన అధికారులను సస్పెండ్ చేసి విచారణ జరపాలి, బాధిత కుటుంబానికి రూ.1 కోటి ఆర్థిక సాయం ఇవ్వాలి అదేవిదంగా కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోకపోతే జాతీయ స్థాయిలో ఆందోళనలు చేస్తామని, జాతీయ ఎస్సీ కమిషన్, జాతీయ మానవహక్కుల కమిషన్‌లకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించామని, అన్నివర్గాల ప్రజలు సుఖంగా జీవించాలనే లక్ష్యంతో రాష్ట్రాన్ని నిర్మించామని, కానీ ప్రస్తుత పాలనలో పసికందుల ప్రాణాలకే రక్షణ లేకపోవడం అత్యంత విషాదకరమని వ్యాఖ్యానించారు.

## ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో కేటీ దొడ్డి తహసీల్దార్ కరుణాకర్‌కు ఘన సన్మానం

కే టి దొడ్డి ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి): కేటీ దొడ్డి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కరుణాకర్‌ను మండల ఎం ఆర్ పి ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో భూభారతి,ఇతర భూముల సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు.దీనికి స్పందించిన తహసీల్దార్ కరుణాకర్ మాట్లాడుతూ,తమ కార్యాలయానికి వచ్చే ప్రతి సమస్యను ఆలస్యం చేయకుండా,సమయానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ



ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్,ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జ్ గువ్వలదిన్నె జంబయ్య,సీనియర్ నాయకులు తాయప్ప, దిందప్ప,దేవదాసు,కె.నర్సింలు,సి.నర్సింలు,మాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపు లీకేజీని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి


కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి కోల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం19వ వార్డు కౌన్సిలర్ లహరి వేణుగోపాల్ గౌడ్. మున్సిపాలిటీ పరిధిలో19 వ వార్డులో బండయ్య గుట్ట రోడ్డులో మిషన్ భగీరథ పైపు లీకేజీలను మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం 19వ వార్డు కౌన్సిలర్ లహరి వేణుగోపాల్ గౌడ్ పరిశీలించారు ఈ పైపులను మార్చి పనులు పూర్తి చేయాలని మునిసిపల్ అధికారులకు సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ గౌడ్, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్,



ప్రవీణ్ కుమార్ గౌడ్, రమేష్ ముదిరాజ్, సంతోష్, మధు, తులసిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొంగ నక్క శాస్త్రం మాదిరిగా ఇప్పుడు నడుస్తున్న వ్యవస్థ

కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి తెలంగాణలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను చూస్తుంటే రోజురోజుకు రాజకీయాలు దిగజారిపోతున్నాయి, అందులో భాగంగా గ్రామస్థాయి నుండి రాజకీయాలు చేసే ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు ప్రజలపై చూపిస్తున్న ప్రేమను, ప్రజలు ప్రజా నాయకుడు పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని గ్రామాలలో ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. పండగలు వస్తే కొత్త అంగీలు కుట్టించుకొని తొడుక్కున్నట్లు ఐదేళ్లకోసారి ఓట్లు వచ్చినప్పుడు మాత్రం పార్టీల కలువలు మారుస్తున్న ప్రజాప్రతినిధులు. నాయకుడి కొరకు గ్రామాలలో ఫ్లెక్సీలు బ్యానర్లు జిందాబాద్లు మాత్రం కార్యకర్తలు, నాయకులకు జేజేలు పలుకుతూ ప్రజలను గేదరించేసి మీటింగుల సభలకు తీసుకు వచ్చేది కార్యకర్తలు చివరికి పార్టీలో కార్యకర్తలకు ఏ మూలన గుర్తింపు స్థానం లేక దిగులుతో దిగ జారి దిగజారిపోతున్న కార్యకర్తలు. ప్రభుత్వాలు మారినా పాలకవర్గాలు మారిన గ్రామాలలో ప్రజల బ్రతుకులను మార్చే నాథుడే లేడు అని ప్రజల ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తామని ప్రభుత్వాలు చెపుతుంది కానీ రాజకీయ నాయకులు చెప్పిన చివరికి ప్రజలకు చూపించేది మాత్రము కొంగ నక్క శాస్త్ర మాదిరిగా ఉన్నది.ఒక నక్క ఒక కొంగ గొప్ప స్నేహితులుగా కలిసి జీవిస్తూ ఉండేవి జిత్తుల మారి నక్కకు బద్ధకము ఎక్కువ అందువలన వేటాడడం తక్కువ అయితే కొంగ మా స్నేహితుడు అనే అనే అలుసలతో చెరువులో చేపలను తీసి బయటికి విసిరేసేది వాటిని గబగబా తిని కడుపు ఆకలి తీర్చుకునేది అలా కొన్ని రోజులు ఇద్దరి మధ్యన స్నేహము కొనసాగింది. ఒకరోజు నొక్క కొంగను కొంగ రాజా నువ్వు ఇంత నాకు సహాయం చేసిన కడుపు నింపుతున్నావు కదా నీకు నేను ఏదో ఒకటి చేసి నీ రుణం తీర్చుకోవాలని అనుకుంటున్నాను మిత్రమా నువ్వు ఒక రోజు మా ఇంటికి వస్తే నేను నీకు విందు ఏర్పాటు చేస్తాను కడుపు నిండా భోజనం పెట్టి పంపిస్తాను మీరు మా ఇంటికి అతిథిగా రండి అని ఆహ్వానిస్తాది నక్క, అయితే కొంగ ఓకే మిత్రమా అలాగే వస్తానని చెప్తది మరుసటి రోజున కొంగ బయలుదేరి నక్క ఇంటి దగ్గరికి వస్తది అయితే లోపల పాయసం ఉమగు మలాడిపోతున్నావా వాసన వస్తున్న దానిని చూసి కొంగ ఎంతో సంతోషిస్తారు ఈరోజు మా కొంగుకు పెట్టిన పాయసాన్ని కూడా నక్క తింటుంది. జిత్తుల మారి నక్క తెలివితేటలు గమనించిన కొంగ కు ఒక ఆలోచన వచ్చింది, నక్క మిత్రమా నువ్వు మా ఇంటికి వస్తే నీకు ఇష్టమైన చేపల పులుసు చేసి పెడతాను రా



మిత్రమా నా కొరకు ఈరోజు మా మిత్రుడు నా కోసం పాయసం గుమగుమలాడించి వండిస్తున్నందుకు కృతజ్ఞతలుగా మనసులో అనుకుంటది. అప్పుడే అక్క ఇంటి తలుపులు కొంగ కొడుతది శబ్దాన్ని గమనించిన నక్క గబగబ వచ్చి రా మిత్రమా అని కొంగను లోపలికి ఆహ్వానిస్తది, తర్వాత మిత్రమా ఇక్కడనే ఉండు పాయసం తీసుకొస్తే ఇద్దరం భోజనం చేద్దామని చెప్పు అయితే పాయసం తెస్తున్న సమయంలో నక్కకు ఒక ఆలోచన వస్తది. వండిన పాయసం మొత్తము కొంగ తిని పోతే నాకు ఏముంటుంది అని దురాశతో కొంగ ముక్కు పెద్దగా ఉండడం వలన పళ్లెంలో పాము పోసుకొని నక్క వస్తది. మిత్రమా భోజనం చెయ్యి అని కొంగకు చెబుతుంది కానీ కొంగ తినాలి అనుకుంటే పళ్లెంలో ఆ విషయము నోట్లకు రాలేకపో తున్నారు చాలా ఇబ్బంది పడుతోంది కొంగ, మిత్రమా భోజనం చెయ్యి అని మల్ల కొంగకు చెబుతుంది కొంగ మాత్రం అన్ని పనికి పల్లె ల్లో మూతి పెడితే అందడం లేదు. అది చూసిన లెక్క మిత్రమా అలా కాదు తినేది అని మిత్రమా అని అక్కకు కొంగ చెప్పింది అలాగే మిత్రమా అని నక్క అన్నది. మనసటి రోజు నక్క కొంగ ఇంటికి బయలుదేరి చేపల పులుసు ఇంట్లో నుంచి వస్తున్నారు గమనించిన నక్క తొందరగా పోయి చాపల పులుసు తినాలి మిత్రమా పెట్టేది అని ఆలోచన చేసి కొంగ ఇంటి తలుపులు తట్టింది. కొంగ ఒక మట్టి పూజ లో చాపల పులుసు పోసి నక్కకు తీసుకు వచ్చింది మిత్రమా భోజనం చెయ్యి అని నక్కకు చెప్పింది కొంగ అయితే పూజ బుద్ధి తలకాయ చిన్నగా ఉండడం లోతుగా ఉండడం వలన నక్క తలకాయ అందులో పట్టడం లేదు చాపల పులుసు తినడం లేదు. అది చూసిన కొంగ చెయ్యి అని చెప్పిన నక్క మాత్రం తినడానికి ప్రయత్నం చేస్తుంటే నోట్లోకి చేపల పులుసు రాలేకపోతోంది. అప్పుడే నక్కకు అర్థమైంది నేను మా ఇంటికి పిలిచి కొంగకు పాయసం పెట్టలేనందున కొంగ నాకు ఇచ్చిన బుద్ధి చెప్పింది అని మనసులో అనుకోని బయలుదేరిన నక్క. నక్క కొంగ శాస్త్రం మాదిరిగా ఇప్పుడు ఉన్న ఈ వ్యవస్థ పరిస్థితి ఆలోచించండి.

## సౌత్ జోన్ ఆల్ ఇండియా చెస్ పోటీలకు కొల్లాపూర్ పి జి కాలేజ్ విద్యార్థి ఎంపిక

కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు కొల్లాపూర్ పీజీ కళాశాలలో ఎంపిక ద్వితీయ సంవత్సరం విద్యార్థి నల్లవెల్లి శివరాజ్ చెస్ క్రీడాకారుడిగా ఎంపికైనట్లు పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. మార్క్ పోలోనియస్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరుగు సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాలమూరు విశ్వవిద్యాలయం తరపున పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల సిబ్బంది మరియు అధ్యాపకులు, విద్యార్థులు శివరాజును అభినందించారు




## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు - జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా ప్రజలకు వేగవంతమైన, పారదర్శక న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను ఆమె స్వయంగా కలుసుకుని వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ



సందర్భంగా మొత్తం 19 ఫిర్యాదులు స్వీకరించగా, ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి సంబంధిత అధికారులకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని ముఖ్యమైన అంశాలపై ఎస్పీ స్వయంగా సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు పోలీస్ శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం అత్యంత కీలకమని పేర్కొంటూ, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రతి ఫిర్యాదుదారునికి గౌరవప్రదంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం మరియు బాధ్యతాయుత వైఖరి తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలకు సమయానికి స్పందించడం ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసం మరింత బలపడుతుందని, ఫిర్యాదుదారులకు ప్రాధాన్యత ఇవ్వడం తమ విధి మరియు బాధ్యత అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## ప్రజావాణికి 64 ఫిర్యాదులు

గద్వాల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ




మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ,నర్సింగరావు,ఆర్డిఓ శ్రీనివాసరావు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): మార్చి 14వ,తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా 40 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8110 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ప్రశ్నాపత్రాలను కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్ నుంచి జిల్లాలోని 9 పోలీస్ స్టేషన్లకు పంపించి అక్కడి నుంచి పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు నాలుగు రూట్లను ఏర్పాటు చేశామని,పటిష్ట పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు.వైద్య ఆరోగ్యశాఖ తరఫున ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స తో పాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు.విద్యార్థులు నిర్దేశిత సమయంలోగానే తమ పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ తరఫున అదనపు బస్సులను నడిపేందుకు కృషి చేయాలన్నారు.వేసవిలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉంటుండడంతో పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.తపాలా, ట్రెజరీ,మున్సిపల్,రెవెన్యూ,రవాణా శాఖ అధికారులు కూడా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,అదనపు ఎస్పీ శంకర్,డీఈవో విజయలక్ష్మి,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాలో పట్టు సాగును ప్రోత్సహించాలి

• హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లాలో పట్టు సాగును ప్రోత్సహించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఉద్యాన పంటల సాగుపై ఉద్యాన, వ్యవసాయ, డిఆర్డిఏ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంత విస్తీర్ణంలో పట్టు సాగు జరుగుతుందని, ఎంతమంది రైతులు సాగు చేస్తున్నారని, పట్టుపురుగులను ఎక్కడి నుండి రైతులు తీసుకువస్తుంటారని, మల్బరీ సాగు గురించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారి అనసూయను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కందుల సాగు, ఎఫ్ పి ఓ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎక్కువ విస్తీర్ణంలో రైతులు పట్టు సాగును చేసే విధంగా ఉద్యాన శాఖ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో పట్టు సాగును మరింత మెరుగుపరచాలని అధికారులకుసూచించారు. జిల్లాలో మహిళల ద్వారా అధిక మొత్తంలో మల్బరీ సాగు చేపట్టి, ఎక్కువ ఆదాయం వచ్చే పట్టుసాగును మహిళా సమాఖ్య ద్వారా ప్రోత్సహించి ఇతర రైతులకు స్ఫూర్తినివ్వాలని, గతంలో జిల్లాలో ఉన్న పట్టుసాగును పునరుద్ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, డిఆర్డివో మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మార్కెటింగ్ అధికారి అనురాధ, డిఆర్డిఏ డిపిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంపై సామాజిక తనిఖిని విజయవంతం చేయాలి

ఏం.పి.డి.ఓ జి.కిషన్

**రాయపర్తి ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాయపర్తి మండలంలో 16వ విడత సామాజిక తనిఖీ బృందం మంగళవారం నుండి ఈ కింద తెలిపిన గ్రామాల నందు మూడు దశలలో 13 టీములు గా 2024 ఏప్రిల్ ఒకటి నుండి 2025 మార్చి 31 వరకు మూడు కోట్ల 72 లక్షల రూపాయల కూలీల వేతనాలు మరియు సామాగ్రి ఖర్చులు 26 లక్షల మొత్తము నాలుగు కోట్ల 42 లక్షల ఏడు వేల రూపాయలతో తనిఖీ బృందం గ్రామాలను సందర్శించి సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుంది అని మండల అభివృద్ధి అధికారి జి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు.

**మొదటి విడత గ్రామాలు :** తేదీ 24, 25,26 కొండాపూర్, జింకురాం తండా, పెరికేడు, తిరుమలాయపల్లి, ఔసలకుంట తండా, బందనపల్లి, బురహాన్ పల్లి, జయరాం తండా, కొండూరు,కొత్తూరు,శివరాంపురం, కాట్రపల్లి, కొలను పల్లి,

**రెండవ విడత గ్రామాలు :** తేదీ 27, 28 ,01 దుబ్బ తండా, జగన్నాథపల్లి, ఉకల్లు, కిష్టాపురం, వాంకుడోత్ తండా, గణేష్ కుంట తండా, గన్నారం, మహబూబ్నగర్, రాగన్న గూడెం, పన్యా నాయక్ తండ, కేశవాపూర్, ఆరెగూడెం, జయరాం తండా కె,మూడవ విడత గ్రామాలు మార్చి 2, 3, 4 బాలాజీ తండా, బాలు నాయక్ తండా, జయరాం తండా ఎస్, రాయపర్తి,సన్నూరు, వెంకటేశ్వర పల్లి,పోతిరెడ్డిపల్లి, మైలారం,ఎర్రకుంట తండా, గట్టికల్లు, మురిపిరాల, పన్యా నాయక్ తండ, పాణిషా తండాలలో నిర్వహించబడును కావున పై గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అందరూ సామాజిక తనిఖీకి కి సహకరించి విజయవంతం చేయగలరని కోరారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**నెక్కొండ, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అండగా నిలవాలనే సంకల్పంతో నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామగ్రి (ప్యాడ్లు, పెన్నులు) పంపిణీ చేశారు. నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రగోత్తమ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా నెక్కొండలో చదువుతున్న పేద విద్యార్థుల భవిష్యత్తును కాంక్షించి, తన సొంత ఖర్చులతో పరీక్షా సామగ్రిని అందిస్తున్న చల్లా రగోత్తమ రెడ్డి సేవలను అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రగోత్తమ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో, స్వయంకృషితో చదివి మంచి ఫలితాలు సాధించాలని, భవిష్యత్తులో సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శ్రీదేవి, ఉపాధ్యాయుడు ఐలయ్య, రిటైర్డ్ ఉద్యోగి మహమ్మద్ మదార్, మాజీ విద్యా కమిటీ చైర్మన్లు గరికపాటి కృష్ణారావు, కుడికాల కుమారస్వామి, వార్డు సభ్యుడు ముద్రబోయిన శ్రీకాంత్, చల్లా కిషన్ రెడ్డి, తాళ్లపెల్లి భాస్కర్, సారయ్య, పలుసం నర్సయ్య, మహమ్మద్ యాకూబ్, ఇతర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పంకెన గ్రామంలో లోక్ అదాలత్ అవగాహన కార్యక్రమం

- లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి సమస్యలను పరిష్కరించుకోండి
- సత్వర న్యాయం కావాలంటే లోక్ అదాలత్ ఒకటే మార్గం

-పిఎల్‌వి లక్ష్మీనారాయణ



**పలిమెల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో పిఎల్వి కొక్కు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లోక్ అదాలత్‌పై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. మండలంలోని పంకెన గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజల తో కలిసి లోక్ అదాలత్ పై గ్రామ ప్రజలు కు అవగాహన కార్యక్రమం నిర్వహించి అందులో భాగంగా పలిమెల పిఎల్వీ కొక్కు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లోక్ అదాలత్ ను వినియోగించుకోండి సమస్యలను పరిష్కరించుకోవాలని, సత్వర న్యాయం కావాలంటే లోక్ అదాలత్ ఒక్కటే మార్గమని, చిరకాలంగా కోర్టు నందు పరిష్కారం కానీ నిలిచిపోయిన మీ కేసులను లోక్ అదాలత్ ద్వారా తక్కువ వ్యవధిలో ఖర్చు లేకుండా మీ కేసులను పరిష్కరించుకోవచ్చని మార్చి 28 రోజున జిల్లా కోర్టులో లోక్ అదాలత్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధే లక్ష్యం

• వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని
• బాలవికాస్-అమెజాన్ ఆధ్వర్యంలో మర్కజ్ పాఠశాలకు 20 ల్యాప్‌టాప్‌లు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హనుమకొండలోని ప్రభుత్వ మర్కజ్ ఉన్నత పాఠశాలలో బాలవికాస్ సేవాసంస్థ, అమెజాన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.8 లక్షల విలువైన 20 ల్యాప్‌టాప్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. నిర్మాణంలో ఉన్న పాకశాల భవనాన్ని పరిశీలించి, పనులు మధ్యంతరంగా అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే ఎమ్మెల్యే నిధులనుంచి 5 లక్షలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబడకూడదనే ఉద్దేశంతో కార్పొరేట్ సంస్థలు, సేవా సంస్థల సహకారాన్ని సమన్వయం చేస్తున్నామని తెలిపారు. బాలవికాస్ సంస్థ సేవా దృక్పథాన్ని అభినందిస్తూ, గ్రామీణ వాతావరణం కలిగిన సోమిడి, దర్గా, వడ్డేపల్లి, కాయంపేట ప్రాంతాల పాఠశాలల్లో కూడా మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరినట్లు చెప్పారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించి తరగతి గదుల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు వంటి పనులు చేపట్టామని వెల్లడించారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కంప్యూటర్ విద్య, ఆంగ్ల భాషా ప్రావీణ్యం, పోటీ పరీక్షల దిశగా మార్గదర్శక శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. హనుమకొండ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివి ఉన్నత స్థానాలకు ఎదిగిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. "ప్రభుత్వ పాఠశాల బలపడితేనే సమాజం బలపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణురెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్,బాల వికాస్ సంస్థ ప్రతినిధి షౌర్ రెడ్డి,డీఈఓ,డివిజన్ అధ్యక్షులు శివాజీ,బాలవికాస్ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని







**విజేతలకు బహుమతుల ప్రదానం**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి) :** జిల్లాస్థాయి ఛీఫ్ మినిస్టర్స్ కప్ ముగింపు కార్యక్రమం హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన ఈ క్రీడా పోటీలకు ముగింపు పలుకుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డీవైఎస్ఓ అశోక్, నాయకులు లక్ష్మణ్, సారంగపాణి ఇతర అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా - ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం




రోడ్డు భద్రతా - ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

**దామెర, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు రోడ్డు భద్రతా -- ప్రమాదాల నివారణపై దామెర పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతా- ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో రవాణా నియమాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి మరియు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు వారం రోజుల కార్యక్రమం లో భాగంగా సోమవారం దామెర పోలీసు వారు దామెర మండల పరిధిలోని జాతీయ రహదారి- 163 ప్రక్కన ఓగ్లాపూర్ గ్రామ సెంటర్ వద్ద ఫాలోయింగ్ లైన్ మరియు సురక్షిత ఓవర్‌టేకింగ్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. వాహనదారులందరూ తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలందరూ అర్రివ్ అలివ్ - 2026 కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతా- ప్రమాదాల నివారణ పై అవగాహన పెంపొందించుకోవాలని పోలీసులు తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక విద్యాసంస్థల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు. విద్యార్థులు రోడ్డు భద్రతపై పోస్టర్లు ప్రదర్శించగా, ట్రాఫిక్ పోలీసులు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. "మీ భద్రత -- మీ చేతుల్లోనే ఉంది" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వాహనదారులు పాల్గొన్నారు. అధికారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు.

## మోడ్రన్ బస్టాండ్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి

హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను సోమవారం ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బస్టాండ్ నిర్మాణ పనులలో నాణ్యత లోపించకుండా ప్రయాణికుల సౌకర్యాలు తగ్గకుండా కాంట్రాక్టర్ ను,సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా,4వ వార్డు కౌన్సిలర్ గుంటొజు పావని నిరంజనచారి,16వ వార్డు కౌన్సిలర్ ఎండీ కుతుబుద్దిన్, 11వ వార్డు కౌన్సిలర్ కేశెట్టి నవీన్,13వ వార్డు కౌన్సిలర్ సిలువేరు సాంబయ్య,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు, జిల్లా నాయకులు వేల్పూరి సత్యనారాయణ రావు, డా.సంతోష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 51 ఫిర్యాదులు

• ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
• ములుగు జిల్లా కలెక్టర్ దివాకర





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులు రాగా వాటిలో భూ సమస్యలు 15, ఇందిరమ్మ ఇండ్లు 07,ఉపాధి కల్పనకు 06, పెన్షన్ -07, ఇతరశాఖలకు సంబంధించినవి 16 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను స్వయంగా కలెక్టర్‌తో విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చక సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ

- వరంగల్ జోన్‌లో రూ.16.50 లక్షలు మంజూరు



**హనుమకొండ, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జోన్ పరిధిలో గల ఖమ్మం జిల్లా, యర్రుపాలెం మండలం, జమలాపురం గ్రామములో వేంచేయబడియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు పర్యవేక్షకులుగా పని చేసిన వై. విజయకుమారి గారు 31.08.2025 నాటికి 61 సంవత్సరాలు పూర్తి చేసుకొని విధి విరమణ పొందినారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ అర్చక సంక్షేమ నిధి నుండి వారికి రూ.8,00, 000/- మంజూరు చేయబడినది. అలాగే ఆదిలాబాద్ జిల్లా, బెల్లంపల్లి మండలంలోని కోదండ రామాలయం నందు అర్చకులుగా సేవలందించిన సి.హెచ్.వేణుగోపాలా చార్యులు 22.08.2025న అనారోగ్యంతో పరమపదించారు. కుటుంబానికి ఆర్థిక సహాయంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అర్చక సంక్షేమ నిధి నుండి రూ.8,50,000/- గ్రాట్యుటీగా, సి.హెచ్. శ్రీవాణికి మంజూరు చేయబడినది. ఈ మంజూరు పత్రాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ చేతుల మీదుగా 22.02.2026న అందజేయడం జరిగినది. అని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ రామాల సునీత తెలిపారు.

## రజకులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

రజక సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపల్లి రాజు



**హసన్‌పర్తి,ఫిబ్రవరి-23(ప్రజాజ్యోతి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన అమానుష ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపల్లి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు నెలల చిన్నారిని కిరాతకంగా హతమార్చిన నిందితులపై హత్య కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ, రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబం శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లిన సమయంలో నిర్వాహకులు అడ్డుకోవడంతో ప్రశ్నించినందుకే దుర్భాషలాడుతూ కుటుంబంపై దాడి చేసి చిన్నారిని కాలితో తన్నడం అత్యంత క్రూరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పాల్పడిన ఉపేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, తుకారాంరెడ్డి, సతీష్‌రెడ్డిలను కఠినంగా శిక్షించాలని, వారిని సామాజిక బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. నిందితులపై కేసులు నమోదు చేయకుండా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న పోలీసు అధికారులను విధుల నుంచి తొలగించాలని, ముఖ్యంగా సంబంధిత అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పోలేపల్లి రాజు డిమాండ్ చేశారు.

## అక్రమంగా మట్టి తరలింపు.. జేసీబీ సిజ్..!

• జేసిబి ఓనర్ విజేందర్(చింటు)పై కేసు నమోదు
• అక్రమంగా మట్టిని తరలిస్తే కేసులు తప్పవు
• సంగెం ఎస్సై వంశీకృష్ణ



**సంగెం, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని తీగరాజుపల్లి శివారులో గల ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న జేసీబీ నీ సీజ్ చేసినట్లు స్థానిక ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం రోజున అర్ధరాత్రి నుంచి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని సమాచారం మేరకు ఎస్ఐ వంశీకృష్ణ కానిస్టేబుల్ శంకర్ ఇద్దరూ వెళ్లి చూడగా అక్కడ ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఒక జెసిబి మట్టి తవ్వడం గమనించి వెంటనే జెసిబిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా జెసిబి ఓనర్ తీగరాజుపల్లి గ్రామనికి చెందిన విజేందర్(చింటూ) పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## శ్రీ సంఘమేశ్వర దేవాలయం.. హుండీ లెక్కింపు



**సంగెం,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సంఘమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం రోజున స్థానిక సర్పంచ్ పేర్ల లలిత రమేష్ యాదవ్,చైర్మన్ మునుకుంట్ల కోటేశ్వర్ ఆధ్వర్యంలో లెక్కించగా 43,709 రూపాయలు మిగులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆగపాటి రాజు,మాజీ సర్పంచ్లు కందగట్ల నరహరి, గుండెటి బాబు,గుండెటి ఎల్లయ్య,ఉపాధ్యక్షులు మునుకుంట్ల చందు,మెట్టుపల్లి శేఖర్, రాజశేఖర్, నూర శ్రీను, కోశాధికారి మునుకుంట్ల మోహన్,నాళం చంద్రశేఖర్, ఆలయ పూజారి నాగార్జునశర్మ, వార్డు మెంబర్ గొల్ల సందీప్, అంబేద్కర్ యువజన సంగం సభ్యులు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆధునికత మోజులో.. సంస్కృతి, సాంప్రదాయాలను మరవకండి..!

– ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23,( ప్రజాజ్యోతి ): ఆధునికత మోజులో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను మరువ వద్దని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లు కోరారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మినీ రవీంద్రభారతిలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాలలో పుట్టి పెరిగిన బంజారాలు ఆధునిక సమాజంలో సమ్మిళితమై,కొందరు గిరిజన ఆచార సాంప్రదాయాలను వదిలేస్తున్నారని ఇది గిరిజనుల మొనగాడు ఇబ్బందిక రంగా మారిందన్నారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, వేషధార ణలు భవిష్యత్ తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి గిరిజన తల్లిదండ్రులపై ఉందని అన్నారు.
ప్రపంచమంతా విస్తరించి ఉన్న బంజారా జాతికి ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాలు గుర్తింపుని





ఇచ్చాయని గుర్తు చేశారు. జాతి అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కనపెట్టి గిరిజనులంతా ఏకతాటి పైకి రావాలని, ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. తండాలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా చేసి అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్ గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. 300 కోట్లతో ప్రసిద్ధ ఆంజనేయ క్షేత్రం గా విరాజిల్లుతున్న మద్దిమడుగులో సేవాలాల్ గుడి, విగ్రహం ఏర్పాటు, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తుందని అన్నారు. గిరిజన సంఘం నాయకుడు రవి నాయక్ మాట్లాడుతూ ఈదులగూడ చౌరస్తా వద్ద, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సేవాలాల్ విగ్రహం ఏర్పాటు కోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, కొర్ర నాగు నాయక్, సర్పంచ్ సిద్ధు నాయక్, దశరథ నాయక్, ధర్మానాయక్, కొర్ర కృష్ణ కాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులు చెల్లించిన సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): సమాజ సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుండే తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఆర్థిక



ఇబ్బందులతో పరీక్ష ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న 39 మంది పదవ (10వ) తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను స్వయంగా భరించి చెల్లించారు. విద్యార్థుల భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉంటుందని, డబ్బుల కొరత వల్ల ఎవరూ చదువు ఆపకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు సంజయ్ దాస్ గౌడ్ తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఇది పెద్ద ఊరట కలిగించే నిర్ణయమని స్థానికులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంజయ్ దాస్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సంజయ్ దాస్ గౌడ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమలో ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల, పీ.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు బాదం బిక్షపతి తెలంగాణ ఉద్యమ నాయకులు జోగు లింగస్వామి, జిట్ట మల్లేష్, ఉపాధ్యాయులు చెలకరాజు శ్రీనివాస్, నర్రా సరళ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

సొంత నిధులతో పనులు, సమస్యల రహితంగా వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ కు ప్రశంసలు

చిట్యాల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి): గత కొంతకాలంగా పొంగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆ వార్డు కౌన్సిలర్ పరిష్కారం



చూపారు. చిట్యాల మున్సిపాలిటీ లోని 8వ వార్డు, సంజీవ నగర్ లో ఆ వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సహాయంతో జెసిబి తో సోమవారం పనులు చేయించారు. సెప్టిక్ ట్యాంకర్ ద్వారా మురుగునీటిని తొలగించారు. ఈ సందర్భంగా కుక్కల మోహన్ మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సమస్య పరిష్కారా నికి కౌన్సిలర్ సొంత నిధులు తో పనులు చేయించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేపూరి యాదయ్య, పాల సహకార సంఘం చైర్మన్ జిట్టా రవి, అమరోజు మదన్, బోయ సురేష్, జిట్ట సాయి, జిట్ట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు సన్మానం

ఆలేరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు ను బహదూర్ పేట గ్రామానికి చెందిన ప్రముఖులు సారబుడ్ల వెంకటరెడ్డి సోమవారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, మాజీ కురుమ సంఘం అధ్యక్షుడు సిద్ధులు,



## ఎస్ ఐ వినయ్ కుమార్ కి సన్మానం

ఆలేరు, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామా సర్పంచ్ మొగల్ గానీ నరసయ్య ఆలేరు ఎస్ ఐ వినయ్ కుమార్ నీ



సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్య రాజయ్య, సురేష్, బిక్షపతి ,వెంకటేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా

చింతపల్లి ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గత రెండు రోజుల నుండి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో కొనసాగుతున్న 57వ హజరత్ అబ్బాస్ దర్గా ఉర్సు ఉత్సవాలకు సోమవారం పల్లా



వెంకట్ రెడ్డి, నెల్లికంటి సత్యం సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గా ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాషా, యూసుఫ్ పాషా వారికి ఘన స్వాగతం పలికి పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం దర్గాను దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా సామరస్య పూర్వక వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.
సమాజంలో భేదభిప్రాయాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరు పరమత సహనం చాటుతూ ఐక్యమత్యంతో ముందుకెళ్లాలన్నారు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘటించారు. దర్గా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావ్, నాయకులు వేముల బుచ్చయ్య, చేపూరి వెంకటయ్య, గనిపల్లి రాములు, సైదులు, మల్లయ్య, రామకృష్ణ, అబ్బయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై దాడి చేసిన పెత్తందారులపై అత్య నేరం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

రజక వృత్తిదారుల సంఘం డిమాండ్

ఆలేరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి : నగర్ కర్నూల్ జిల్లా గ్రామంలో మూడు రోజుల కిందట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక



కుటుంబం స్వామివారి దర్శనం కోసం టికెట్లు లేకుండా గుడిలోకి ప్రవేశించారని గ్రామ సర్పంచ్ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులు రజకులను దుర్భాషలాడుతూ విచక్షణ రైతంగా రజకులపై దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించడం రెండు నెలలు నిండిన పసిపాపని నిర్దాక్షంగా కిరాతకంగా తన్ని పాపని చంపడం దురంకారమని రజక సంఘం నాయకులు ఆలేటి నాగార్జున అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ బాధితులకు భద్రత కల్పించి నష్టపరిహారంతో పాటు వారికి వైద్యానికి అయ్యే ఖర్చు నిందితులు భరించాలన్నారు. ప్రజా పాలన అని చెప్పే ముఖ్యమంత్రి సొంత ఇలా కాలో అత్యంత వెనుకబడిన రజక బిడ్డలపై అరాచకంగా దాడులు చేస్తూ పసిబిడ్డల ప్రాణాలు తీస్తున్న పాలకులకు కనబడటం లేదా అని నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రజక మృతుదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తం గా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## ఆలేరు పదవ వార్డు కౌన్సిలర్ సరిత శ్రీకాంతుకు సన్మానం

ఆలేరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పదో వార్డు



కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సిద్ది మల్లయ్య, జోగు శ్రీనివాస్, కార్తీక్ ,సతీష్ ,పర్ష నరేష్ ,సిద్ధార్థ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయం బడ్జెట్ సమావేశం నిర్వహణ

ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ అవేస్ చిస్తీ

భువనగిరి,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి): జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి,భువనగిరి అధ్యక్షులు,ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి గారి అధ్యక్షతన బడ్జెట్ 2026-27 సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, జిల్లా విద్యాశాఖ సిబ్బంది ,జిల్లా ఉప సంచాలకులు, వయోజన విద్య జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి యం.సుధీర్ మరియు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ



సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు 2026-27 బడ్జెట్ అంచనాలును ఆమోదించి,పౌరసంచాలకులు శాఖ,హైదరా బాద్ వారికి ప్రతిపాదనలు పంపుటకు తీర్మానించడం జరిగిందని అన్నారు.అదే విధంగా జిల్లా కేంద్ర,గ్రంథా లయం,జిల్లాలోని శాఖా,గ్రంధాలయాలలో మౌలిక,వసతులు కల్పించుట వంటి అంశాలకు ఆమోదం తెలిపామని అన్నారు. మరియు,దీనితో పాటు జిల్లా కేంద్ర గ్రంథాలయం లో దివ్యాంజన్ సెక్షన్ దివ్యాం గులకు కొరకు ప్రారంభిచడం జరిగిందని అన్నారు.

## కోదాడలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రాడ్యుయేషన్ చేసిన యువత

కోదాడ టౌన్,ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో గత వారం రోజుల నుంచి 28వ వార్డులో నిరుద్యోగ యువత మనవార్డు



మనశుభ్రత అనే ధ్యేయంతో గత కొంత కాలంగా వార్డులో నిలిచిపోయిన సిసి రోడ్ల మరమ్మతులు మరియు కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగించుట మురికి కాలువలో డ్రైనేజీ శుభ్రం చేయడం లాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. 28 వ వార్డు కౌన్సిలర్ తోటజ్యోతిశ్రీను పిలుపుమే రకు 28 వవార్డు అభివృద్ధి చేసే దిశగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం..

పేలిన కారు ముందు టైరు .. డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న కారును ఢీ

ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి

కోదాడ రూరల్. ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి : కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామం సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు ముందుటైరు ఒక్కసారిగా పేలిపోవడంతో అదుపుతప్పి డివైడర్ దాటి ఎదురుగా వెళ్తున్న మరో కారును ఢీకొట్టడంతో ఉప్పెల్లి సత్యంబాబు (54) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ద్వారకుంట గ్రామ సమీపానికి రాగానే ముందుటైరు పేలింది. దీంతో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయి డివైడర్ దాటి అవతల లేన్‌లోకి దూసుకెళ్లింది. అదే సమయంలో కోదాడ నుంచి చిమిర్యాల వైపు వెళ్తున్న కారును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో రెండు వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రమాదం తీవ్రతతో సత్యంబాబు అక్కడికక్కడే



ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు కోదాడ పట్టణంలోని నయానగర్‌లో ఉంటూ చర్చి పాస్టర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు శిమిరాల వెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలో మృతి కబలించింది. సత్యం బాబుతో పాటు ఉన్న కారు డ్రైవర్‌కు ఒక చెయ్యి, కాలు విరగగా మెరుగైన చికిత్స కోసం కోదాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. విజయవాడ నుంచి వస్తున్న కారులో సాయి దుర్గ, స్వప్న, గాయత్రి, మాధవి, నితీష్ మురళీకృష్ణ దుర్గ భవానీలకు గాయాలు కావడంతో వారిని చికిత్స కోసం హైదరాబా దులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసు పత్రికి తరలించారు. ప్రమాదంతో రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించి, పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జాతీయ సేవా పథకం ముగింపు సమావేశం

ఆలేరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజుపేట గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు ఎన్ఎస్ఎస్ వాల్



ఇంటర్స్ జాతీయ సేవా పథకంలో భాగంగా ఏడవ రోజు సోమవారం ముగింపు సమావేశం ప్రోగ్రాం ఆఫీసర్స్ నల్లబోలు ముత్యాలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి హాజరై వారంలో క్యాంపును విజయవంతం చేసినందుకు వారిని అభినందించి వాలంటీర్స్ కు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజారాం, గ్రామ సర్పంచ్ మధు, ఉప సర్పంచ్ శ్రీధర్, బాల్యమిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణయ్య, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం భాస్కర చారి, వాలంటీర్స్ ఉష ,చైతన్య ,నాజియా, అక్షయ ,రాజా, సంతోష్, సౌమ్య, సాయి ,శిరీష ,వర్షా ,లక్ష్మణ్ ,బాలాజీ ,మనోజ్ ,రామ్ ,చరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోడి చర్ల గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న మట్టి పనులను పరిశీలించిన ఎంపీడీవో





**మెండోరా: ఫిబ్రవరి/ 23 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్ర పరిధిలోని తీర్మాన్ చెరువులో చేపట్టిన ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద మట్టి పనులను, అలాగే కోడిచెర్ల గ్రామంలో జరిగే పనులను సోమవారం రోజున మెండోరా మండల ఎంపీడీవో లక్ష్మణ్ పరిశీలించారు. చెరువు పునరుద్ధరణ, మట్టి తొలగింపు, బండ బలపరిచే పనులు ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయా లేదా అన్న విషయాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు చెరువుల అభివృద్ధి, నీటి నిల్వ సామర్థ్యం పెంపు వంటి లక్ష్యాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. పనుల నాణ్యతను కచ్చితంగా పాటించాలని, కార్మికులకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ కీలకమని, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో మెండోరా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గంగారం, కోడిచెర్ల ఫీల్డ్ అసిస్టెంట్, కార్మికులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన వారికి రూ.10 వేల నగదు బహుమతి





**మెండోరా:ఫిబ్రవరి/23 (ప్రజా జ్యోతి)** మెండోరా మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని-విద్యార్థులకు ప్రోత్సాహకరమైన శుభవార్త. ఈ సంవత్సరం బోర్డు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షల్లో మెండోరా మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థికి రూ.10,000 నగదు బహుమతి అందజేస్తానని మెండోరా సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ ప్రకటించారు.మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచే విద్యార్థికి ఈ ప్రోత్సాహక బహుమతిని తన స్వంత నిధులతో అందజేస్తానని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, పరీక్షలకు హాజరయ్యే 10వ తరగతి విద్యార్థులందరికీ అవసరమైన పరీక్షా సామగ్రి (పెన్లు, ప్యాడ్లు తదితర వస్తువులు) ఉచితంగా అందజేస్తానని హామీ ఇచ్చారు.పరీక్షల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి ఇప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుకు ప్రాధాన్యం ఇచ్చి విజయాన్ని సాధించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. మెండోరా మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

## వెల్గటూర్ గ్రామంలో టొబాకో సర్వే

### – ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమం



**మెండోరా: ఫిబ్రవరి /23 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలోని వెల్గటూర్ గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టొబాకో వినియోగంపై ప్రత్యేక సర్వే నిర్వహించారు. గ్రామ ప్రజల్లో పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆరోగ్య సిబ్బంది తెలిపారు. ఇంటింటికీ వెళ్లి టొబాకో వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం, గుండె సంబంధిత సమస్యలు, శ్వాసకోశ వ్యాధుల గురించి వివరించారు. పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నివారించాలంటూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు భీమన్న, ఎంఎల్హెచ్‌పీ శారద, ఆరోగ్య అసిస్టెంట్ ప్రమీల, ఆశావర్కర్లు పాల్గొని గ్రామ ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. గ్రామస్తులు కూడా ఆరోగ్య సిబ్బందికి సహకరించి సర్వేను విజయవంతం చేశారు.

## అభివృద్ధి పథంలో గ్రామం

### – సర్పంచ్ దుబ్బ శ్రీకాంత్





**రాజంపేట ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో సోమవారం జరిగిన గ్రామసభలో గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని సర్పంచ్ దుబ్బ శ్రీకాంత్ స్పష్టం చేశారు. గ్రామ సచివాలయ ఆవరణంలో నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామస్తులు తమ సమస్యలను ప్రస్తావించగా, వాటిపై చర్చించి ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పించడం, సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించడం, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హైస్కూల్ కాంపౌండ్ వాల్, గర్ల్స్ హైస్కూల్ వంటశాల షెడ్డు మరమ్మతులు, అర్జన్‌వాడ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం విషయాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పదో తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈసారి రాజంపేట విద్యార్థులు ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తనకు వచ్చే రూ.6,500 గౌరవ వేతనాన్ని ప్రతి నెల గ్రామంలోని తల్లిదండ్రులు లేని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అందజేస్తానని ప్రకటించారు. ఎన్నికైన తర్వాత గ్రామంలో విద్యుత్ మరమ్మతులు, తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్ల మరమ్మతులు, కొత్త మోటార్ల ఏర్పాటు చేపట్టామని చెప్పారు. వచ్చే వేసవిలో కూడా నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పాలకవర్గం లేక గ్రామం వెనుకబడిందని, ఇప్పుడు 1వ వార్డు నుంచి 14వ వార్డు వరకు సమానంగా పారిశుద్ధ్య పనులు చేపట్టామని తెలిపారు. నిధులు అందిన వెంటనే కొత్త డ్రైనేజీలు, కల్వెట్లు నిర్మిస్తామని వెల్లడించారు. ఆసరా, వికలాంగుల పింఛన్లు తదితర పథకాల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో నిజమైన నిరుపేదలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల కోసం స్థలాలను గుర్తిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం సైనికుడిలా పనిచేస్తానని, ప్రజల సహకారంతో రాజంపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామసభ విజయవంతం కావడంపై ఆయన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామసభలో యువత, గ్రామ పెద్దలు సర్పంచ్ పనితీరును ప్రశంసిస్తూ, ఇదే నిజాయితీతో ముందుకు తీసుకెళ్తే గ్రామం మరింత అభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సై సాయన్నను వెంటనే సస్పెండ్ చేయాలి

- నిందితులకు సపోర్ట్ చేసిన ఎస్ఐ సాయన్న పై కూడా కేసులు నమోదు చేసి నిందితునిగా పరిగణించాలి
- కేసును నీరుగారుస్తున్న ఎస్ఐ సాయన్న పోలీసుల తీరు మార్చుకోవాలి
- ఎస్సై సాయన్న నిర్లక్ష్యం నిందితులకు సపోర్ట్ చేయడం విడ్డూరం
- న్యాయవాది కళ్యాణికి న్యాయం చేయడంలో ఎస్సై సాయన్న, పోలీసులు పూర్తిగా విఫలం
- ఫిర్యాదుల పేర్కొన్న పదాల ప్రకారం కేసులు పెట్టకుండా చిన్న సెక్షన్లో పెట్టి వెంటనే కోర్టుకు పంపాల్సిన అవసరం ఏముంది




**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి** రుద్దూర్ మండల కేంద్రంలో న్యాయవాదిపై జరిగిన అన్యాయంపై ఎస్సై సాయన్న పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఎస్ఐ సాయనతో పాటు పోలీసులు కూడా పూర్తిగా నిర్లక్ష్యం వహించి కేసును నీరుగాచడం జరిగిందని, వారిపై వెంటనే కేసులు నమోదు చేసి ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పోలీసులు ఎస్ఐ సాయన్న తీరుపై నిరసనగా ధర్నా నిర్వహించి, ఎస్సై సార్ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. నిందితులకు ఎస్ఐ సాయన్న పూర్తిగా సపోర్ట్ చేస్తున్నారని సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారంగా నిందితులకు సపోర్ట్ చేసిన ఎస్ఐపై కూడా కేసులు నమోదు చేయాలని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. రుద్రూరు పోలీస్ స్టేషన్లో చట్టప్రకారంగా ఎస్సై సాయన్న పనిచేస్తలేరని అమాయకులపై తప్పుడు కేసులు పెట్టడమే ఒక కంకణం పెట్టుకున్నారని, ఎస్ఐ సాయన్న పోలీసులు చట్ట ప్రకారంగా పనిచెయడం లేదని ఈ ఉదాహరణ బట్టి చెప్పవచ్చని న్యాయవాదులు అన్నారు. వారి వెనుక కొంతమంది లీడర్లు చెప్పినట్టు చేస్తున్నారని వారు చెప్పినట్టే చట్టాన్ని తమ చేతిలో పెట్టుకొని నడిపిస్తున్నారని, నిందితులకు సపోర్ట్ చేయడమే కంకణం కట్టుకున్నారని, తెర వెనుక బడా బాబులు ఆడించినట్టు పోలీసులు ఆడించి నిజమైన వారికి న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని అన్నారు, రుద్రూర్ పోలీస్ స్టేషన్లో పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలకు సరైన న్యాయం జరగడం లేదని ఈ ఉదాహరణ బట్టి తెలుస్తుందని అన్నారు, ప్రస్తుతం జరిగిన సంఘటన బట్టి చూస్తుంటే రుద్రూర్ పోలీస్ స్టేషన్లో పోలీసులు చట్ట ప్రకారంగా పనిచేస్తాలేరని తెర వెనుక వారి వెనుక బడా బాబులు లీడర్లే వారు చెప్పినట్టు అనేక ఏళ్ల నుంచి కేసులు చేస్తూ అమాయక ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు అనేది ఈ ఉదాహరణగా ,ఈ సిట్యుయేషన్ బట్టి చెప్పుకోవచ్చని ఎంతోమంది ఇలాంటి పరిస్థితులు వల్ల సఫర్ అవుతున్న పరిస్థితి తెలుస్తుందని న్యాయవాదులు అనుమానాలు వ్యక్తం చేశారు. న్యాయవాది కళ్యాణి పై జరిగిన అన్యాయంపై ఎస్ఐ సాయన్న స్పందించకపోవడం అన్యాయంగా చిన్న కేసులు పెట్టి వెంటనే కోర్టుకు పంపించడం ఏమిటి ఇంత తొందరగా కోర్టుకు పంపించాల్సిన అవసరం ఏముంది, ఫిర్యాదులో పేర్కొన్న కాన్ టెన్స్ ప్రకారంగా సెక్షన్లు పెట్టకపోవడం ఎస్ఐ సాయన్న పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నిందితులతో పాటు ఈయనపై కూడా కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.

**సీఐ కృష్ణ తీరుపై తిరగబడ్డ న్యాయవాదులు**

**సీఐ కృష్ణ వెంటనే న్యాయవాదులకు క్షమాపణ చెప్పాలి**

రుద్రూరు పోలీస్ స్టేషన్ ఎదుట న్యాయవాది కళ్యాణికి న్యాయం చేయాలని న్యాయవాదులు బార్ అసోసియేన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తుంటే సీఐ కృష్ణ వచ్చి తమకు తమపై దురుసుగా వ్యవహరించడం చాలా సిగ్గుచేటని న్యాయవాదులు మండిపడ్డారు, ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఏ, శ్రీనివాస్ తో పాటు ఇతర న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాది కళ్యాణికి ఎస్సై తో పాటు పోలీసులు అన్యాయం చేసి చిన్న కేసులు పెట్టి అత్యుస్తాం చూపుతున్నారని ఈ విషయంలో న్యాయవాదులు న్యాయం కోసం ధర్నా చేస్తుంటే సిఐ కృష్ణ తమపై దురుసు పదజాలతో దూషించడం సిగ్గుచేటని సీఐ కృష్ణ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు, వెంటనే సిఐ కృష్ణ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిందితులకు ఎస్ఐ సాయన్న పోలీసులు సిఐ కృష్ణ సపోర్ట్ చేసి కేసులు నీరుగార్చి న్యాయవాది కల్యానికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు, సీఐ కృష్ణా తన తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరికలు చేశారు, అనంతరం ఎసిపి వచ్చి న్యాయవాదులకు సముదాయించి, న్యాయవాది కళ్యాణికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో తమ ఆందోళన కార్యక్రమాన్ని న్యాయవాదులు విరమించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బార్ అసోసియేషన్ బోధన్ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి సాగర్, ఉపాధ్యక్షులు వి ఆర్ దేశయ్, సీనియర్ అడ్వకేట్లు సంఘం, పోశెట్టి శ్రీధర్, కోటేశ్వర్ తో పాటు పలువురు ఉన్నారు.

## బషీరాబాద్‌లో మల్లన్న బోనాలు



**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 23,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో మల్లన్న స్వామి బోనాలు,కళ్యాణం, అన్నదానకార్యక్రమం నిర్వహించిచ్చారు. గత పది సంవత్సరాల నుండి యాదవ సంగం అద్వర్యం లో మల్లన్న స్వామి జాతర నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి గ్రామ వీడీసీ మరియు గ్రామంలోని అన్ని కుల సంఘాలు సహకరిస్తాయి.. కార్యక్రంలో సర్పంచ్ దంపతులు బైకని జమున మహేష్, సంగం పెద్దమనిషి గంగాధర్, గంగన్న, మల్లేష్, సాగర్, ముకేశ్, రాజు దిలీప్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగన్ యువ సేన విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ





**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జగనన్న యువసేన ఆధ్వర్యంలోఎగ్జామ్ ప్యాడ్స్ ,పెన్నులు యాభైడెస్క్ టేబుల్స్ పంపిణి చేశారు..ఇందుకు సహకరించిన యువసేన సభ్యులు.. అవారి సుభాష్ ,అనిరుధ్, అఖిలేష్, చోటు, నితీష్, అజయ్,రాజేష్, సాయితేజ, అరవింద్ పాండా,సందీప్, అక్షయ్, అనోజ్ కృతజ్ఞతలు తెలిపారు

## ఇస్రోజీవాడి రైతు వేదికలో ల్యాండ్ సర్వే వాలంటీర్లకు విస్తృత శిక్షణ





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** వడ్లూర్ క్లస్టర్ గ్రామాల సమగ్ర అభివృద్ధికి భూ సర్వే కీలకం -- అధికారు కామారెడ్డి మండలం పరిధిలోని ఇస్రోజీవాడి రైతు వేదికలో ల్యాండ్ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయుటకు వడ్లూర్ క్లస్టర్ గ్రామాల వాలంటీర్లకు విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భూ రికార్డుల సరిదిద్దడం, సరిహద్దుల ఖచ్చితత్వం, రైతులకు పారదర్శక సేవలందించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి ఇస్రోజీవాడి ఏఈఓ దేవేంద్ర, శబ్దిపూర్ ఏఈఓ ప్రతిమ ముఖ్య అతిథులుగా హాజరై వాలంటీర్లకు భూ సర్వే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక పద్ధతులతో భూముల కొలతలు తీసే విధానం, సర్వే సమయంలో పాటించాల్సిన నియమాలు, డిజిటల్ రికార్డుల నమోదు విధానం, రైతులతో సమన్వయం, భూ వివాదాల పరిష్కార మార్గాలు వంటి అంశాలపై విశదీకరించారు. అధికారులు మాట్లాడుతూ, గ్రామాల్లో భూ సర్వే కార్యక్రమం సక్రమంగా అమలైతే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, భూ వివాదాలు తగ్గి ప్రతి రైతుకు తన భూమిపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని సమయపాలనతో పూర్తి చేయాలని వాలంటీర్లకు సూచించారు. వడ్లూర్ క్లస్టర్ పరిధిలోని ఇస్రోజీవాడి, టేక్రియాల్, సరంపల్లి, శబ్దీపూర్, క్లస్టర్ గర్గుల్, తిమ్మకపల్లి, రామేశ్వరపల్లి గూడెం గ్రామాల నుంచి వాలంటీర్లు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు. ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా బాధ్యతలు కేటాయించి, సర్వే పనులు ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ, తమకు అందిన శిక్షణ ద్వారా గ్రామాల్లో భూ సర్వే పనులను కచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధికి భూ సర్వే ముఖ్యమని, రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో భూ పరిపాలన మరింత బలోపేతం కావడంతో పాటు రైతులకు న్యాయం జరిగే దిశగా కీలక ముందడుగు పడిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ప్రజావాణికి 83 దరఖాస్తులు

### జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 23. (ప్రజాజ్యోతి)** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 83 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కొరకు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పేమెంట్ రాలేదని, పంచాయితీ, డి ఆర్ డి ఓ,డి డబ్ల్యు ఓ తదితర వాటి దరఖాస్తులను స్వీకరించి అర్జీదారుని సమస్యను క్షుప్తంగా పరిశీలించి, పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, సీఈఓ చందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 64వ సారి రక్తదానం చేసిన బంధం ప్రవీణ్ కుమార్



**రాజంపేట ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నీరజకు అత్యవసరంగా రక్తం అవసరమవడంతో స్థానిక యువకుడు బంధం ప్రవీణ్ కుమార్ ముందుకు వచ్చి 64వ సారి రక్తదానం చేశారు. సమాజ సేవ పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తూ ప్రతి అత్యవసర సమయంలో స్పందిస్తూ రక్తదానం చేస్తున్న ప్రవీణ్ కుమార్‌ను స్థానికులు అభినందించారు. ఇప్పటివరకు 64 సార్లు రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడిన ఆయన సేవాభావం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం ద్వారా మరెందరో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఆశ వర్కర్లకు కనీసం

# 18 వేల రూపాయల అమలు చేయాలి

– ఆశ వర్కర్ల అక్రమ అరెస్టు ఖండన

– సీఐటీయు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



**గజ్వేల్ పిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయిన ఆశ వర్కర్స్ పరామర్శించి మాట్లాడడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వేతనాలు పెంచాలని చలో కమిషనరేట్ వెళ్తుంటే వందలాది మంది ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి అన్ని పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారని విమర్శించారు.ప్రభుత్వ పథకాల్లో, గ్రామంలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న, గర్భిణీలు బాలింతలు సమయానుకూలంగా హాస్పటల్ పంపిస్తూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే సేవలు అందిస్తుంటే ఆశా వర్కర్ల కుటుంబాలు మాత్రం రోజువారి అవసరాలు ఖర్చులకు అప్పుల బారంతో ఆగమవుతున్నాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని జీతాలు పెంచాలని, ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మల్లఖంబ పోటీలలో కాంస్యం





**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 23,( ప్రజా జ్యోతి):** సీఎం కప్ రాష్ట్రస్థాయి మల్లఖంబ పోటీలలో నారాయణరావుపేటకు చెందిన విద్యార్థి టి. రామ్ చరణ్ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని పొందాడు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 20 నుంచి 22 వరకు నిర్వహించబడిన పోటీలలో నారాయణరావు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రాంచరణ్ కు కాంస్య పతకం లభించింది. ఆయనకు ప్రభుత్వం నుంచి పది వేల రూపాయల నగదు బహుమతి అందించనుంది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి విద్యార్థిని అభినందించారు. చదువుతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరమన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తోట సతీష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, శ్రీనివాస్, జలంధర్, మనోహర్, ప్రభాకర్ రెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఎల్లారెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, గ్రామ పెద్దలు రామ్ చరణ్‌ను అభినందించారు.

# రక్తదానం సేవా స్ఫూర్తికి నిదర్శనం








**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** రక్తదానం చేయడం అంటే ఒకరి ప్రాణాన్ని కాపాడినట్టేనని ఇందూరు కాలేజీ ప్రిన్సిపల్ డా. వి.పి. రాజు అన్నారు. సోమవారం కళాశాలలో శ్రీ పి వి నరసింహ రావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఇతరులకు కొత్త జీవం అందించగలమని, అదే సమయంలో రక్తదాతల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. రక్తదానం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతూ శారీరక, మానసిక ఉత్సాహం పెరుగుతుందని అ న్నారు. సమాజ సేవలో భాగంగా కళాశాల తరచూ ఇటువంటి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఈ శిబిరంలో మొత్తం 29 యూనిట్ల రక్తం సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పిఆర్ఓ బొడ్డు రఘు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామచంద్రం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, డా. ఎన్.వి. సుధా కిరణ్, ఇతర సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పదవి లేకున్నా ప్రజాసేవలోనే ఉంటా

– బీజేపీ అభ్యర్థి పాలెంకార్ సంతోష్



**జహీరాబాద్, ఫిబ్రవరి18 (ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ జహీరాబాద్ మున్సిపాలిటీ 24 వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు. తను ఓడిపోయానని తన కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపుతూ ప్రజల్లో నేను గెలిచానని హర్షం వ్యక్తం చేశారు. అయినా కాలనీ వాసులకు ధైర్యం ఇస్తూ నేను ఓడి పోయానని ఎవరు నిరాశ పడకూడదు అని ఎల్లవేళలా మంచి చెడులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలు ఎ సమస్యతో తన దగ్గరికి ఎవరైనా వచ్చిన వారి సమస్యను పూర్తి ప్రయత్నాలతో సహకరిస్తానని అన్నారు. రాజకీయాల్లో పదవి ముఖ్యం కాదని అధికారం ఉన్న లేకపోయినా ప్రజా సేవలో ఉంటానని 24 వార్డు బిజెపి అభ్యర్థి పాలెంకార్ సంతోష్ అన్నారు. కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేయాలనీ తెలిపారు ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం వసతులు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి 24వ వార్డు సమానంగా అభివృద్ధి పనులు చేపడుతనని చెప్పారు. ఈ సందర్భంగా పాలెంకార్ సంతోష్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. ప్రజలు ఓటు వేసి పార్టీకి ఆశీర్వదించిన కొందరు కుట్రలు చేసి బిజెపి పార్టీకి మున్సిపల్ లో అధికారం దక్కకుండా చేశారని మండిపడ్డారు.

# తండ్రి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

– మొదటి విజేతకు 4000 – రెండో విజేతకు200

– మన్నె సత్యనారాయణ జ్ఞాపకార్థం పేరుతో బహుమతులు అందజేసిన కుమారుడు

– బహుమతులు అందజేసిన ప్రశాంత్ యాదవ్‌తో పాటు గ్రామ సర్పంచ్ రాము యాదవ్



**మనోహరాబాద్, ఫిబ్రవరి 23, ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో మన్నే ప్రశాంత్ యాద0తన తండ్రి సత్యనారాయణ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. మన్నె ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ మా నాన్న మన్నే సత్యనారాయణ స్వర్గస్తులయ్యారు. కావున ఈ సందర్భంగా ఆయన శాంతి కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చేశానని ఆయన తెలిపారు. మొదటి విజేతకు 4000/ రెండవ విజేతకు 2000/ బహుమతులు అందజేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్ తో పాటు ఈ బహుమతులు అనే సత్యనారాయణ క్రీస్తు చేష్టలు కుమారుడైన మన ప్రశాంత్ యాదవ్ ఈ బహుమతులు అందజేశారు. ఈ పోటీలో వార్డు సభ్యులు చింతల బాబు ముదిరాజ్, ఎల్ మే భాస్కర్ యాదవ్, కాల్ మీ బాలమణి ఆంజనేయులు, నూకల సాయిరాం, క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం: ఎమ్మెల్యే

– మున్సిపల్ పాలకవర్గ తొలి సమావేశం – అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీతా రెడ్డి




**నర్సాపూర్ ఫిబ్రవరి 23 ( ప్రజాజ్యోతి)** నర్సాపూర్ 'పుర'పాలక సంఘం సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల మొదటి సమావేశం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి ప్రసంగించారు.. పట్టణ ప్రజలు పాలకవర్గంపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని సూచించారు. "పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి" ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని, మురుగునీటి పారుదల, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరేలా చూడాల్సిన బాధ్యత వార్డు కౌన్సిలర్లదేనని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**అభివృద్ధికి బాధ్యతగా పనిచేస్తాం: 'పాలకవర్గం'**

తమ ఎన్నికకు సహకరించిన పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. రాబోయే ఐదేళ్లలో నర్సాపూర్ పట్టణాన్ని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చైర్మన్ లక్ష్మి, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి, మేనేజర్ మధుసూదన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు నర్సమ్మ, సుధీర్ గౌడ్, ఆఫ్రిన్, రాజమణి, (ఛైర్మన్ లక్ష్మి), జరీనా బేగం, మొహిజుద్దీన్, శ్రీకాంత్, సునీత, రాజు, నిరంజన్ దాస్, సమీనా బేగం, (వైస్ ఛైర్మన్ బుచ్చి యాదవ్), సరళ, లలిత, ప్రజా ప్రతినిధులు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల హామీలు అమలు చేయాలి





**సిద్దిపేట, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** బీడీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, వారి జీవనోపాధి, ఆరోగ్యం, పిల్లల విద్య వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు డిమాండ్ చేశారు.సోమవారం సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ముందు బీ ఆర్ టీ యూ అనుబంధ సంస్థ అయిన తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమానికి ఆయన హాజరై కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీడీ కార్మికుల ఇళ్ల వద్దకు వెళ్లి ఇచ్చిన హామీలను ఇప్పుడు విస్మరించడం దారుణమన్నారు. బీడీ కార్మికులు తమ జీవితాన్ని కుటుంబాల పోషణ కోసం కష్టాల్లో గడుపుతుండగా, వారికి ఆర్థిక భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వెనక్కి తగ్గడం అన్యాయమన్నారు. వెంటనే నాలుగు వేల రూపాయల ఆసరా పింఛన్ అమలు చేయాలని, లేకపోతే ఉద్యమాలు మరింత తీవ్రతరం అవుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంచే నర్సింలు, బీ ఆర్ టీ యూ రాంబాబు యాదవ్, నాయకులు పిండి అరవింద్, సింగిరెడ్డి ఐలారెడ్డి, మోహన్ రెడ్డి, నర్సింగ్, శోభన్, బాయికాడి శ్రీనివాస్, సంజీవులు, బీడీ టేకేదారులు ,భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### చైర్మన్, వైస్ చైర్మన్‌లకు

# మున్సిపల్ వార్డు ఆఫీసర్ల సన్మానం





**మెదక్ టౌన్ ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 23 :** మెదక్ మున్సిపాలిటీలో నూతనంగా గెలుపొందిన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు మున్సిపల్ వార్డు ఆఫీసర్లు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్లు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా అభినందించారు.చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ కూడా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో శుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

# బాధితురాలికి అండగా బీఆర్ఎస్ పార్టీ




**సిద్దిపేట, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో మహిళల భద్రతపై ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు విమర్శించారు.సిద్దిపేట పట్టణంలోని కాళ్లకుంట కాలనీకి చెందిన మహిళపై ఇటీవల జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలు ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, పార్టీ నాయకులు ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట బీఆర్ఎస్ నాయకులు కొండం సంపత్ రెడ్డి, పాల సాయిరాం, పట్టణ కౌన్సిలర్లతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట చైర్మన్ మంజుల తక్షణ సహాయంగా పదివేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసు వ్యవస్థ మరింత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి సంపూర్ణ న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఉన్నతాధికారులకు వినతిపత్రం అనంతరం పార్టీ ప్రతినిధుల బృందం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్‌ను, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని, వేగవంతమైన దర్యాప్తు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వడ్లకొండ సాయికుమార్, కొండం కవిత, గోపాలపురం దీప్తి, బంధారం శ్రీలత, దాసరి భాగ్యలక్ష్మి, కాటం శోభారాణి, బీఆర్ఎస్ నాయకురాలు నందాదేవి, బూర విజయ, గాడిపల్లి అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టికెట్ తీసుకొని

# ఓడిపోయి పదవుల కోసం ఆరాటం

**రామాయపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23** రామాయంపేట మున్సిపాలిటీలో ఎన్నికలు కౌన్సిలర్ గా చైర్మన్ పదవులు ముగిసిన తర్వాత ప్రభుత్వము ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇచ్చే నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహులు మళ్లీ పైరవీలు చేస్తున్నారు పార్టీ నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ టికెట్ కేటాయించి మరికొందరు తావు పట్టు పట్టి గెలుస్తామని పోటీలో నిలబడి గెలవకపోవడంతో పార్టీకి ఎక్కడ మెజార్టీ రాకుండా హంగ్ ఏర్పడుతుందా అన్నట్టుగా ఫలితాలు వస్తున్నంత సేపు గందరగోళ పరిస్థితుల్లో అధికార నాయకులు కొట్టుమిట్టాలాడారు రామాయంపేట చైర్మన్ అభ్యర్థి గజవాడ నాగరాజు మరియు ఎమ్మెల్యే తండ్రి తనయుల ప్రచారం నమ్మకాలతో రామాయంపేట కాంగ్రెస్ పార్టీకి ఏకగ్రీవ మెజార్టీని కట్టబెట్టింది ఎట్టకేలకు పది సంవత్సరాల తర్వాత పార్టీకి స్థానికంగా అధికారం మరియు అవకాశాలు అంది వచ్చాయి అలాగే బాధ్యతలు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి కూడా ఎంతో శ్రమించవలసి ఉంటుందని పార్టీ నాయకులు జరుపుతున్నారు ఇది ఇలా ఉండగా అధినాయకత్వం రెబల్ లేకుండా ఇద్దరు అభ్యర్థులను అంతకన్నా ఎక్కువ ఉన్న అభ్యర్థులను పిలిపించి మాట్లాడి ఒప్పించి పోటీలకు నిలబెట్టిన నాలుగు చోట్ల కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలైంది

### పాఠశాల ప్రహరీ గోడ

# నిర్మాణానికి భూమి పూజ



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23 :** మండల పరిధిలోని బర్దిపూర్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి సర్పంచ్ సాయిబాబా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పాఠశాలకు ప్రహరీ గోడ లేక పాఠశాల రోడ్డుకు దగ్గర లో ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ఏడు లక్షల యాభై వేల రూపాయల నిధులు మంజూరు చేశారు. అందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్తారి శంకరయ్య, జోగిపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగలి సంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, పంచాయతీ సెక్రేటరీ గోపి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బేగరీ స్వప్న ,వార్డు మెంబర్లు అంజయ్య,రాధా, రవి,గోపాల్,బాబు, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కిష్టయ్య, శ్రీనివాస్, వాటర్ షెడ్ కమిటీ మెంబర్ రవికుమార్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ యం. పెంటయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు బంటు రాములు, పి నర్సింలు,బీరప్ప, ఎం నర్సింలు,పాపయ్య, మహేందర్ రెడ్డి,యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పృథ్వీ రాజ్

# కుటుంబాన్ని ఆదుకుంటాం



**సిద్దిపేట, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా పనిచేస్తున్న పృథ్వీ రాజ్ నిన్న అర్ధరాత్రి ప్రమాదవశాత్తు మరణించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ , మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చి తక్షణ సహాయంగా నగదు అందజేశారు. అనంతరం సిబ్బందితో కలిసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23( ప్రజాజ్యోతి ) ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 367 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థకు 41, హౌసింగ్ శాఖకు సంబంధించి 37 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ బాబు, ఏవో సుధాకర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో హైనా సంచారం.. అటవీశాఖ అధికారుల హెచ్చరిక

బీర్ పూర్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని మంగేల గ్రామ సమీప ప్రాంతాల్లో హైనా (దుప్పిలి) సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ధృవీకరించారు. గత కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో వన్యప్రాణి కదలికలు ఉన్నట్లు అందిన సమాచారంతో అటవీ అధికారులు





క్షేత్రస్థాయిలో పరిశీలించి, అది హైనాగా నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ధర్మపురి అటవీ క్షేత్ర అధికారి శ్రీనాథ్ గ్రామ ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు. గ్రామ ప్రజలు, ముఖ్యంగా అటవీ ప్రాంతం సమీపంలో ఉండేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఎవరూ కూడా అటవీ ప్రాంతంలోకి లేదా నిర్మానుష్య ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లరాదని సూచించారు. పశువులను మేపే సమయంలో కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గుంపులుగా ఉండాలని కోరారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయకూడదని, దీనివల్ల వన్యప్రాణులతో పాటు మనుషులకు కూడా ప్రాణాపాయం ఉంటుందని హెచ్చరించారు. హైనా సంచారానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా లేదా అది ఎక్కడైనా కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని శ్రీనాథ్ కోరారు. ప్రజలు భయాందోళన చెందకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## క్రీడాస్ఫూర్తితో పాటు మానవత్వాన్ని చాటుకున్న తుంగూర్ యూత్!

బీర్ పూర్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): ఆటల్లో గెలవడమే కాదు, ఆ గెలుపుతో తోటివారికి సాయపడటంలోనూ తుంగూర్ యూత్ క్రికెట్ టీం సభ్యులు ఆదర్శంగా నిలిచారు. ఇటీవల కొల్వాయి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో అద్భుత



ప్రతిభ కనబరిచి గెలుచుకున్న ₹2500 ప్రైజ్ మనీని, టీం సభ్యులు స్వచ్ఛందంగా కీ.శే. బండారి చిన్న నర్సయ్య కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. గెలిచిన సొమ్మును వ్యక్తిగత అవసరాలకు వాడుకోకుండా, ఒక పేద కుటుంబానికి అండగా నిలవాలని తీసుకున్న వీరి నిర్ణయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "గ్రేట్ యూత్.. మీ మంచి మనసుకు ధన్యవాదాలు. మీరు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాము" అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

దాతలకు విన్నపం:

ఆపదలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి మరికొంత మంది దాతలు కూడా ముందుకు రావాలని తుంగూర్ యువత కోరుతోంది. మీ చిన్న సాయం ఆ కుటుంబానికి పెద్ద అండగా మారుతుంది.

## ఆశవర్కర్ల ముందస్తు అరెస్టు

కథలాపూర్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని నిరసిస్తూ చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌కు వెళ్లే ఆశవర్కర్లను ముందస్తుగా కథలాపూర్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల సమయంలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. కనీస వేతనం అందజేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. తక్కువ పారితోషికంతో ఎక్కువ పని చేయించుకోవడం అన్యాయమని, ఆశ వర్కర్లకు తక్షణమే గౌరవప్రదమైన కనీస వేతనాలు చెల్లించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు.



# రోడ్డు ఇలా...!! వెళ్లేదెలా..?

- ధ్వంసం అయిన రోడ్డుతో- ప్రయాణికుల ఇబ్బందులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, పాలకులు

రాయికల్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): రాయికల్ మండలం రామాజీపేట గ్రామం నుండి వీరాపూర్ గ్రామానికి వెళ్లే దారి ఎన్నో ప్రమాదాలు అయ్యేందుకు ఆస్కారంగా



మారిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణికులు ఇదే దారిని ఎక్కువగా వాడతారు. గత సంవత్సరం కురిసిన అతిభారీ వర్షాల వల్ల రామాజీపేట నుండి వీరాపూర్ వెళ్లే దారి చాలా చోట్ల ధ్వంసం అయిపోయింది. అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు గాని చేయలేదు. ఎదురెదురుగా వాహనాలు వస్తే పోయే పరిస్థితి లేదు. ఈ దారి అలవాటు ఉన్నవారు నెమ్మదిగా చూసుకుంటూ వెళతారు.



రాత్రి సమయంలో ఈ దారి గుండా కొత్త వారు ప్రయాణం చేస్తే మాత్రం తప్పని సరిగా ప్రమాదాలు జరుగుతాయి. ఇకనైనా అధికారులు స్పందించి మరమ్మత్తులకై కనీసం మట్టినైన వేసి ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం లేకుండా దారిని సరిచేయాలని కోరారు.

మరమ్మత్తులు చేయించాలి...

– ఇద్దం సుధీర్ రెడ్డి, రామాజీపేట గ్రామ ఉపసర్పంచ్

ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు అధ్వానంగా తయారైంది. అసలు పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఎప్పటికప్పుడు రోడ్డుకు మరమ్మత్తులు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా మరమ్మత్తులు చేయించాలి.

ఇబ్బందిగా ఉంది...

– మురళి గౌడ్, వీరాపూర్ ఎనిమిదో వార్డు మెంబర్

ఈ రోడ్డు వెంట ప్రయాణించడం ఎంతో ఇబ్బందిగా మారింది. పలు సందర్భాల్లో ప్రమాదాలు సైతం జరిగాయి. రాత్రి వేళల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలి.

# మొక్కజొన్న బకాయిలను వెంటనే చెల్లించాలి

కథలాపూర్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి): వనకాలం మొక్కజొన్న పంట బకాయిలను వెంటనే చెల్లించాలని బిజెపి కిసాన్ మోర్చ




నాయకులు డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చ కథలాపూర్ శాఖ అధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయాలకు సంబంధించిన నగదు చెల్లింపుల్లో తీవ్రజాప్యం జరుగుతున్నందున రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను అమ్ముకొని నాలుగు నెలలైనా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో ఖరీఫ్ సాగుక అ వసరమైన పెట్టుబడికి చేతిలో చిల్లిగవ్వ లేక, ప్రైవేటు వ్య క్తులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు వేసవిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వరి రైతులకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వరద కాలువకు నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయాలని లేనియెడల కిసాన్ మోర్చ అధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు కంటే సత్యనారాయణ, నరెడ్ల రవి,పిడుగు ప్రతాప్ రెడ్డి, నాయకులు కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, ఆరే శివ, బొమ్మ మధు, కంటే రాజం తదితరులు పాల్గొన్నారు.

## శిశువులు మిస్సింగ్ వార్తలపై స్పష్టత

### పెద్దరాత్‌పల్లి ఘటనతో పెద్దపల్లి మాతా శిశు ఆస్పత్రికి సంబంధం లేదు

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): పెద్దరాత్‌పల్లి గ్రామంలో శిశువులు మిస్సింగ్ అయ్యారన్న సమాచారం నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య శాఖ సిబ్బంది గ్రామంలో ప్రత్యక్షంగా పరిశీలనలు నిర్వహించారు. విచారణలో మిస్సింగ్ అయినట్లు ప్రచారం జరిగిన శిశువులు వారి తల్లిదండ్రుల వద్దనే ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. అనంతరం శిశువులు మరియు వారి తల్లిదండ్రులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరచగా, కమిటీ ఆదేశాల మేరకు శిశువుల



సంరక్షణ నిమిత్తం కరీంనగర్‌లోని శిశుగృహానికి తరలించినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇక ఈ ఘటనకు పెద్దపల్లి మాతా శిశు ఆస్పత్రికి ఎలాంటి సంబంధం లేదని ఆస్పత్రి వర్గాలు స్పష్టం చేశాయి. ఆస్పత్రిని సంప్రదించే ప్రతి రోగికి అవసరమైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో జన్మించిన ప్రతి శిశువును తల్లిదండ్రులకు అప్పగించే సమయంలో సంతకాలు తీసుకుంటూ పూర్తి రికార్డులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ఘటనపై అధికారిక విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అపోహలు నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఆర్ ఆర్ బీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఫిబ్రవరి–23: ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్ &బీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ , ఆర్ అండ్ బి శాఖ కింద ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నాన్ ప్లాన్ నిధులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన



నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి, మరమ్మత్తు పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 23: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత





నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎలిగేడు మండలం బుర్హన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185,187 సర్వే నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని, తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా యని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వి. పైడయ్య, తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, వారి పేరు మీద ఉన్న పట్టా భూమి కి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ కు సన్మానం చేసిన సోమినేని.బాలు.



వేములవాడ,ఫిబ్రవరి,23:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలోని లాలా పల్లె లోని, మునిసిపల్ ఛైర్మన్, స్వగృహం లో,మున్సిపల్ ఛైర్మన్, గా ఎన్నికైన సందర్భంగా పుల్కం రాజును జిల్లాయువజనసంఘాల అధ్యక్షులు సోమినేని.బాలు, రమ,దంపతులు శాలువాతో, సన్మానం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.పుల్కం రాజు బలహీన వర్గాల కోసం పనిచేస్తూ అందరి మన్నలను పొంది ముందుకువెళ్లి, భవిష్యత్ లో మరెన్నో పదవులు పొందాలని అన్నారు.

## రామగుండం మేయర్ మహంకాళి స్వామిని సన్మానించిన కండెపోషం

రామగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : రామగుండం మున్సిపాలిటీ మేయర్ గా నియమితులైన మహంకాళి స్వామిని రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం సోమవారం



మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలిచి, అనంతరం మేయర్‌గా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన మహంకాళి స్వామికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ రామగిరి మండల కన్వీనర్ మహేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## పసి బిడ్డ మరణానికి కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### - ఎన్.హెచ్.ఆర్.సీ రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్

రామగిరి ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర మల్లన్న జాతరలో కులవివక్షతో జరిగిన దాడిలో రెండు నెలల పసిబిడ్డ మృతి చెందడం తీవ్ర విషాదకరమని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం



చేశారు. రజక కుటుంబానికి చెందిన గణేష్, మౌనిక దంపతులు జాతరకు వెళ్లిన సమయంలో వారి పసికందు, తల్లి, చెల్లిపై దాడి జరగగా, ఆ ఘటనలో పసిబిడ్డ ప్రాణాలు కోల్పోయిందని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులపై పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్న బాధిత కుటుంబాల ఆందోళనలను ఆయన ప్రస్తావించారు. ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## గుడాటిపల్లి లో గ్రామసభ.

శంకరపట్నం ,ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో గుడాటిపల్లి గ్రామంలో వీధి



దీపాలు పైప్ లైన్స్ డ్రైనేజీ తీపియడం శానిటైజర్ చేయడం ఉపాధి హామీ పని స్టార్ట్ చేయడం గురించి గ్రామసభలో తీర్మానం చేశారు ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ అనూష భాస్కర్ ఉపసర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి వార్డ్ మెంబర్ కొంపెల్లి ప్రమీల మామిడి గణపతి కుంట రమా, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ కారోబారి మొగిలి, సునీత, లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తాడికల్ రైతు వేదికలో వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం

శంకరపట్నం, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండలం తాడికల్ రైతు వేదికలో మొదటి విడుతగా కొత్తగట్టు, గొల్లపల్లి,లింగాపూర్,మెట్పల్లి,కేశవపట్నం,వంకాయ



గూడెం, తాడికల్,ఇప్పలపల్లి,అంబాలాపూర్, కరీంపేట,చింతగుట్ట,ఏరడపల్లి గ్రామాలలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నేటి నుండి ఈనెల 27వ తేదీ వరకు పంచాయతీరాజ్ చట్టం– 2018 పై ఎంపీఓ ప్రభాకర్ అధ్యక్షతన జనరల్ ఓరియంటేషన్ శిక్షణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,9 గ్రామాల ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం

చొప్పదండి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ (పంచాయతీ విభాగం) ఆదేశాల మేరకు మండలంలోని గ్రామ పంచాయతీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేణుగోపాలరావు సోమవారం తెలిపారు. ఈనెల 23 నుండి 27 వరకు ఆర్నకొండ, భూపాలపట్నం ,చాకుంట, దేశాయిపేట, పెద్ద కురువపల్లి, మంగళపల్లి, రాగంపేట, రేవెల్లి సభ్యులకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 2 నుండి మార్చి 7 వరకు చిట్యాల పెల్లి, గుమలాపూర్, కాట్నపల్లి, కొలిమికుంట ,కోనేరుపల్లి, రుక్మాపూర్ ,సాంబయ్య పల్లి, వెదురుగట్ట గ్రామపంచాయతీ సభ్యులకు శిక్షణ ఉంటుందని తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం

– 6వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్





**ఇల్లందు, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్ రాధ కమల్ కోరి చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. వార్డులోని ప్రతి గల్లీకి తిరుగుతూ అక్కడి సమస్యల గురించి కౌన్సిలర్ తో చర్చించారు. వార్డులలో శానిటేషన్, డ్రైనేజీ, వీధిలైట్లు, మంచినీటి సమస్య, పైప్ లైన్ లీకేజ్ వంటి సమస్యలు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులను వార్డు కౌన్సిలర్ రాధ కమల్ కోరి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు కమల్ కుమార్ కోరి, ఎనగంటి చిన్న శ్రీను, అవుదుర్తి సాయి, కొండపల్లి సంపత్, దళిత రత్న మేకల శ్యామ్, శానిటరీ ముఖర్ధమ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి భరణిపాడు నుంచి పర్వతాపురం ఆర్ అండ్ బీ రోడ్డు గుంతలతో అధ్వాన్నంగా ఉందని, భరణిపాడు కాలువ మీద ఉన్న వంతెన శిథిలావస్థలో ఉందని, వీటికి అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ ఆర్ అండ్ బీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం ఖానాపురం హవేలికి చెందిన ఎన్. నటరాజ్ తాను దివ్యాంగుడినని తనకు సొంత ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహపురం గ్రామస్తులు తమ గ్రామంలో సెల్ఫోన్ సిగ్నల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గ్రామ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా జియో టవర్ నిర్మించుటకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన ఎస్సీ కాలనీ వాసులు నిరుపయోగంగా ఉన్న ఎన్.ఎస్.పి. కెనాల్ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా మెరుగైన పని తీరు

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– పరిపాలనలో ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో పరిపాలనలో ఏఐ సాంకేతికత క్లాడ్ ను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, ఎక్సెల్ లో ఏ విధంగా ఉపయోగించవచ్చు అనే అంశంపై జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం వల్ల మన పని మరింత మెరుగ్గా, వేగంగా పూర్తి చేసే అవకాశం ఏర్పడిందని, దీనిని ప్రతి ఒక్క అధికారి వినియోగించుకోవాలని అన్నారు. క్లాడ్ తో నివేదికలు వేగంగా తయారు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. క్లాడ్ అనే ఏఐ ద్వారా ఎక్సెల్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ మెరుగ్గా తయారు చేసుకోవచ్చని తెలిపారు. మనకు ఎటువంటి ప్రెజెంటేషన్ కావాలో చెబితే క్లాడ్ వేగంగా తయారు చేస్తుందని, ఎక్సెల్ లో అవసరమైన ఫార్ములా వినియోగిస్తూ మంచి విశ్లేషణ మన ముందు ఉంచుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి గత 5 సంవత్సరాల వివరాలు అప్ లోడ్ చేస్తే అధికంగా పెండింగ్ ఉన్న రైస్ మిల్లర్ల జాబితా క్షణాల్లో అందిస్తూ మనం ఎక్కడ ఫోకస్ పెట్టాలో త్వరగా చెబుతుందని అన్నారు. 2 నుంచి 3 గంటల పాటు సమయం తీసుకునే పనులు క్లాడ్ వినియోగం ద్వారా నిమిషాల వ్యవధిలో పూర్తి అవుతుందని అన్నారు. ప్రతి శాఖకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతి, సిబ్బంది పని తీరు పర్యవేక్షణలో కూడా క్లాడ్ ను వినియోగించాలని అన్నారు. క్లాడ్ చేసే పని మనం ఎల్లప్పుడూ సూపర్ వైజ్ చేసుకుంటూ వేగంగా పనులు పూర్తి చేయవచ్చని అన్నారు. ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఏఐ టూల్స్ ఉపయోగం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చని, దీనిపై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా మన అవసరాలకు తగ్గట్టుగా యాప్ లను కూడా తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఏఐ సాంకేతికత క్లాడ్ ను ప్రతి కార్యాలయంలో వినియోగించాలని, వచ్చే వారం ఏ విధంగా క్లాడ్ ను తమ శాఖలో వాడవచ్చు అనే అంశంపై కనీసం ఇద్దరు జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులకు త్వరితగతిన చేర్చడంలో, శాఖాపరంగా పథకాల అమలు సమర్థవంతంగా జరిగేలా, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఏఐ సాంకేతికత క్లాడ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణితి నారాయణను పరామర్శించిన రాశెట్టి నరసింహారావు



**కారేపల్లి, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన దేవాలయ శాఖ ఉద్యోగి గణిత నారాయణ ఏకైక కుమారుడు సాయి చంద్ర (24) ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించినాడు. ఈ విషయం తెలుసుకున్న రాసేట్టి నరసింహారావు వన్ ఆఫ్ ఆఫ్ ద డైరెక్టర్ ఇన్ కెపిసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ,హైదరాబాద్ సోమవారం గణిత నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సాయి చంద్ర ఫోటో వద్ద పూలు వేసి ప్రగాఢ నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను మనోధైర్యంగా ఉండాలని సాయి చంద్ర ఆత్మ శాంతించాలని ఆయన అన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధికి కృషి చేస్తా

– గ్రంథాలయానికి నిధులు కేటాయిస్తా. చైర్మన్ వీరబాబు

– విద్యార్థులకు అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంటాయి. చింతలపూడి శ్రావణి

– పుస్తకం ఒక జీవితాన్ని మారిస్తే, గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుంది. చింతలపూడి సాయి

– గ్రామస్తులు అందరి అభిప్రాయం టాయిలెట్స్ , మౌలిక వసతులు కల్పించాలి




గ్రంథాలయం ఇప్పుడైనా బాగుంటుందా?

ప్రజాజ్యోతి వార్తకి స్పందించిన గ్రంథాలయ చైర్మన్, 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మరియు గ్రామస్తులు

**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23 :** కొత్తగూడెం కార్పొరేషన్లో గల సుజాతనగర్లో గ్రంథాలయం గురించి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22 న వార్త రాయడం జరిగింది. వార్త రాసిన వెంటనే గ్రంధాలయ చైర్మన్ వీరబాబు తో పాటు 21 డివిజన్ చింతలపూడి శ్రావణి గ్రామస్తులు అందరూ గ్రంధాలయం దగ్గరకు వచ్చి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే సుజాత నగర్ లో 1981 సంవత్సరంలో ఈ యొక్క గ్రంధాలయం స్థాపించడం జరిగింది. మొదట ఏర్పాటు చేసినప్పుడు పెంకులుగా ఉండి తర్వాత సుజాతనగర్ నియోజకవర్గం అయినాక చిన్న చిన్న మరమత్తులు చేసి కాసాని ఐలయ్య నేతృత్వంలో గ్రంధాలయం కు స్లాబ్ ఏర్పాటు చేశారు. అప్పటినుండి గ్రంధాలయం మంచిగా ఉండి ప్రజలు అప్పట్లో గ్రంథాలయం కి వచ్చి చదువుకున్నారని గ్రామస్తులు వెల్లడించారు. తర్వాత గ్రంధాలయాన్ని పట్టించుకోకపోవడంతో కొత్తగూడెం కు వెళ్లి గ్రంథాలయంలో చదువుకోవడం జరుగుతుంది. ఈ విషయాన్ని గమనించిన గ్రంధాలయ చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ సుజాత నగర్ గ్రంధాలయాన్ని అభివృద్ధి చేస్తా, మౌలిక వసతులు కల్పిస్తా, గ్రంధాలయం కి మరమ్మత్తులు చేపించి ఎదురుగా గ్రంధాలయ బోర్డు ఏర్పాటు చేస్తాను. అలాగే అన్ని పుస్తకాలు మరియు టాయిలెట్స్ మన గ్రంధాలయంలో కూడా ఏర్పాటు చేస్తానని చెప్పారు. మండే వీర హనుమంతరావు మాట్లాడుతూ ఈ యొక్క గ్రంధాలయం కి నాకు చాలా అనుబంధం ఉంది. గతంలో ఈ గ్రంధాలయం గురించి నేను కాసాని ఐలయ్య చాలా కష్టపడ్డాము ఇప్పుడు ఈ గ్రంథాలయం ఎవరికి ఉపయోగపడట్లేదు అని తెలిసి ఈరోజు అత్యవసర సమావేశంలో అందరికి ఉపయోగపడేలా గ్రంధాలయం మరమ్మత్తులు చేపించి, టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేస్తామని, గ్రంథాలయాన్ని ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మళ్ళీ తిరిగి సాయంత్రం మూడు గంటల నుండి 6 గంటలకు అందరూ ఉపయోగించుకోవాలని, మండలం నుండి ఎంతోమంది విద్యార్థులు కొత్తగూడెం వెళ్లకుండా ఇప్పుడు ఏర్పాటు చేస్తున్నాము కనుక మన మండలకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ పుస్తకం ఒక జీవితాన్ని మారిస్తే, గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుంది గ్రంథాలయం కి ఎటువంటి పుస్తకాలు కావాలన్నా గ్రంథాలయం అధికారులు కానీ, మమ్మల్ని గాని అడగవచ్చు మేము ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటాము. గ్రంథాలయం త్వరలోనే అభివృద్ధి చేస్తాం. ప్రతి విద్యార్థి, రిటైర్డ్ ఉద్యోగులు అందరూ గ్రంథాలయం ని ఉపయోగించి తన మేధస్సును పెంచుకోవాలని అలానే భవిష్యత్ తరాల వాళ్లకు ఈ యొక్క గ్రంథాలయం ఉపయోగపడాలని, మంచి పేరు తేవాలని చెప్పారు. తర్వాత 21 డివిజన్ చింతలపూడి శ్రావణి ఇంకా ఎన్నో మంచి పనులు చేయాలని ఉన్నత పదవులు చేపట్టాలని గ్రంధాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. ఈ అత్యవసర సమావేశం ముగిసిన తర్వాత గ్రంథాలయ చైర్మన్ ని చింతలపూడి శ్రావణి మరియు చింతలపూడి సాయి సన్మానించారు. తర్వాత చింతలపూడి శ్రావణి ని గ్రంథాలయ చైర్మన్ సన్మానించారు. ఈ గ్రంథాలయ వార్త రాసిన ప్రజా జ్యోతి విలేకరులైన చల్లగుండ నరేష్ కుమార్ ని అభినందించారు. ఈరోజు నరేష్ విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయం గురించి రాయడం వలన మనకి తెలిసింది. సుజాతనగర్ లో మళ్ళీ గ్రంథాలయం అన్ని రకాల వసులతో ఏర్పాటు చేసే విధంగా ఒక ముందు అడుగు వేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర్ల రమేష్, కామేశ్వరరావు, చింతలపూడి కృష్ణ, బత్తుల రమేష్, సత్తార్ ,రామరాజు, నరసింహారావు, కట్టా భాను, డాక్టర్ అప్పారావు, వరప్రసాద్ చల్లగుండ్ల నరేష్ ఉబ్బన పల్లి కాశయ్య పాల్గొన్నారు. చింతలపూడి శ్రావణి ఇంకా ఎన్నో మంచి పనులు చేయాలని ఉన్నత పదవులు చేపట్టాలని గ్రంధాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. ఈ అత్యవసర సమావేశం ముగిసిన తర్వాత గ్రంథాలయ చైర్మన్ ని చింతలపూడి శ్రావణి మరియు చింతలపూడి సాయి సన్మానించారు. తర్వాత చింతలపూడి శ్రావణి గ్రంథాలయ చైర్మన్ సన్మానించారు. ఈ న్యూస్ రాసిన ప్రజా జ్యోతి విలేకరులైన చల్లగుండ నరేష్ కుమార్ ని అభినందించారు. ఈరోజు నరేష్ విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయం గురించి రాయడం వలన మనకి సుజాతనగర్ లో మళ్ళీ గ్రంథాలయం పున ప్రారంభించి అన్ని రకాల వసులతో ఏర్పాటు చేసే విధంగా ఒక ముందు అడుగు వేశారు. ఈ కార్యక్రమంలో వీర్ల రమేష్, కామేశ్వరరావు, చింతలపూడి కృష్ణ, బత్తుల రమేష్, సత్తార్ ,రామరాజు, నరసింహారావు, కట్టా భాను, డాక్టర్ అప్పారావు, వరప్రసాద్ చల్లగుండ్ల నరేష్ ఉబ్బన పల్లి కాశయ్య పాల్గొన్నారు.

# పదోతరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్





**పాల్వంచ :ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పబ్లిక్ పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, సి-సెంటర్ కస్టోడియన్లు, మండల విద్యాశాఖాధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించినట్లు తెలిపారు, విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత కీలక అంశం కావడంతో పరీక్షల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు , సెంటర్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు , రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని పరీక్షా తప్పకుండా పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని సూచించారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల భద్రత, రవాణా, భద్రపరిచే విధానం, సమయపాలన వంటి అంశాల్లో ఎటువంటి లోపం ఉండకూడదని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బి ని అమలు చేయడంతో పాటు, పోలీస్ శాఖ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని అన్నారు . కాపీచేసే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు పరిశీలక బృందాలను నియమించాలని ఆదేశించారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడ ఫర్నిచర్, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు రైటర్ సౌకర్యం, ర్యాంపులు తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది విధిగా తమ ఐడీ కార్డులను ధరించాలని . ఐడీ కార్డు లేకుండా ఎవరినీ పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించరాదని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్లు ప్రభుత్వ నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధించబడినవని, నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

– పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సర్పంచ్ల బెదిరింపులు, తొలగింపులు నిలిపివేయాలి

– కార్మికులను తొలగించే అధికారం ఎవ్వరికి లేదు – జిల్లా గ్రామ పంచాయతి అధికారి

– సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో హైదరాబాద్కి సిద్ధంగా ఉండాలి – సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్





**పాల్వంచ: ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి,** గ్రామ పంచాయతి కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, సర్పంచ్ ల బెదిరింపులు, తొలగింపులు మానుకోవాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, పండుగ సెలవులు ఆదివారాలు అమలు చేయాలని డిమాండ్ తో గ్రామ పంచాయతి ఉద్యోగుల, కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సిఐటియు ఆధ్వర్యం లో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు , యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్కుల శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కే.బ్రహ్మాచారి, ఎజె రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండేళ్లు పూర్తైనా ఎన్నికలకు ముందు గ్రామ పంచాయతి కార్మికులకు ఇచ్చిన హామీలు ఏమీ అమలు చేయలేదన్నారు. పెరుగుతున్న ధరలలో ఒక్క రూపాయి కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచలేదన్నారు. కార్మికులకు ఉరి తాడుగా మారిన మల్టీ పర్పస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీ పై నోరు మెదపటం లేదని, పంచాయతి ఎన్నికలు జరిగి కొత్త పాలక వర్గాలు ఏర్పడి, కార్మికులను తొలగింపులు, వేధింపులు కొన్ని పంచాయతీలలో ప్రారంభమయ్యాయని, తక్షణమే ఈ తొలగింపులను ఆపాలని డిమాండ్ చేశారు. పోస్టల్ ఇన్సూరెన్స్ రేన్యువల్ చేయక సంవత్సరం పైన అవుతుందని, వెంటనే పోస్టల్ ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. బిల్ కలెక్టర్, కారోబార్ లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతీ నెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ పరిపాలనా అధికారి, జిల్లా గ్రామ పంచాయతి అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు , అనంతరం జిల్లా గ్రామ పంచాయతి అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం సర్పంచ్ ల శిక్షణా తరగతులు జరుగుతున్నాయని, వీటిల్లో సర్పంచ్ లకు కార్మికులను తొలగించే అధికారం లేదని చెప్పామని, పోస్టల్ ఇన్సూరెన్స్ చేయిస్తామని, అశ్వాపురం, అశ్వారావు పేట మండలాల్లో కార్మికులకు ఆగిన జూన్ నెల వేతనాలను ఎక్కడ ఆగాయో పరిశీలన చేసి, పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, గద్దల శ్రీనివాస్, దొడ్డ రవి కుమార్, వెంకటమ్మ, సహాయ కార్యదర్శులు భూక్యా రమేష్, రాజేష్, గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గద్దల శివకృష్ణ, జిల్లా నాయకులు రంగా, విజయ్, అనిల్, విజయలక్ష్మి, సిఐటియు నాయకులు నిమ్మల మధు, రఘు, విజయ్, అభిమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలి

### చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ

వైరా, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి : వైరా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శానిటేషన్ పరిపూర్ణంగా జరగాలని చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం పురపాలక శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరన్నతో ఆమె ఉప చైర్మన్ కట్ల సంతోష్ తో కలిసి చర్చించారు. పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని



అన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. డ్రైనేజీలు పుడికలు తీయించి మురుగునీరు, ఎప్పటికప్పుడు సాఫీగా పారే విధంగా చూడాలన్నారు. రోడ్ల సైడ్ పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని, రోడ్లు క్లీన్ గా ఉంచాలన్నారు. పురపాలక ప్రజలకు మంచి పాలనందించడానికి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తనకు సహకారం అందించాలని కోరారు. 20 వార్డులలో ఎక్కడ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని నిధులు కొరత ఉందని అభివృద్ధి పనులు ఆపవద్దని అన్నారు. అత్యవసరంగా ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అవసరమైతే తాను సొంతంగా ఖర్చు చేస్తానని అధికారులకు చెప్పారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆదిలాబా ద్ ప్రభంజనం

### 35 పతకాలతో ఓవరాల్ ఛాం పియన్‌షిప్ కైవసం
### విజేతలను అభినందించిన కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఈ నెల 17 న నిర్వహించి న తొలి రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల క్రీడా పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా వి ద్యార్థులు అద్భుత ప్రతిభ కన బరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వివిధ విభాగాల్లో సమిష్టి ప్రతిభతో మొత్తం 35 పతకాలు





సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ను కైవసం చే సుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని సోమ వా రం జిల్లా కలెక్టర్ క్యాంపు కా ర్యాలయంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా విజేత విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యా యులను ప్రత్యేకంగా అభినం దించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసి, క్రీడల్లో మ రింత రాణించాలని ప్రోత్స హించారు. విద్యార్థులను తీ ర్చిదిద్దడంలో కీలక పాత్ర పో షించిన వ్యాయామ ఉపాధ్యా యులు, కోచ్‌లను శాలువాల తో సత్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్ల ల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, క్రీడల్లో వారు సాధిం చిన ఈ విజయం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. సరై న ప్రోత్సాహం, మార్గదర్శక త్వం ఉంటే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూ డా రాణించగలరని పేర్కొన్నా రు. జిల్లా నుంచి మొత్తం 26 మంది విద్యార్థులు ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక అవసరా లు ఉన్నప్పటికీ తమ ప్రతిభ ను నిరూపించుకుంటూ రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధిం చడం విశేషమని అభిప్రాయ పడ్డారు. విద్యార్థుల విజయా నికి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, కోచ్‌ల సహకారం కీల కమని, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొనేలా అవసర మైన సహకారం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు తిరుపతి, రఘు రమణ, వివిధ పాఠశాలల ప్ర ధానోపాధ్యాయులు, వ్యాయా మ ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..



అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# బొగ్గు గని కార్మికుల హక్కుల సాధనే ఐఎన్‌టీయూసీ ప్రధాన ఎజెండా

మంచిర్యాల, 23, ఫిబ్రవరి( ప్రజా జ్యోతి ): బొగ్గు గని కార్మికులు, సింగరేణి కార్మికుల హక్కుల సాధనే ప్రధాన



లక్ష్యంగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) ఎల్లవేళలా కృషి చేస్తోందని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని షిర్కే కాలనీ, శ్రీ వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కార్మికుల మహాసభ ఘనంగా జరిగింది. ఈ సభకు యూనియన్ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం సమర్థవంతమైన పరిపాలన కొనసాగుతోందన్నారు. తమ యూనియన్ సాధించిన విజయాలను వివరిస్తూ, సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా, కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి 5 వేల 500 లాభాల వాటా ఇప్పించామన్నారు. అలాగే మెడికల్ ఇన్వాలిడేషన్ కార్మికుల వారసుల వయోపరిమితిని 35 నుంచి 40 ఏళ్లకు పెంచడంలో యూనియన్ కీలక పాత్ర పోషించింద న్నారు. యాజమాన్యంతో చర్చించి కోటిరూపాయల ప్రమాద భీమా సాధించామని తెలిపారు. మైన్స్, ఓపెన్ కాస్ట్ తదితర విభాగాల్లో మౌలిక సదుపాయాలు, ఆర్థిక అంశాలు, పదోన్నతులు వంటి అనేక డిమాండ్లను సాధించామన్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్లైన సొంతింటి పథకం, మెడికల్ బోర్డు పునరుద్ధరణ, అలవెన్సులపై ఆదాయపు పన్ను రద్దు, మారుపేర్ల సమస్య పరిష్కారం తదితర 15 అంశాలపై నెలరోజుల్లో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులను కలిసి సింగరేణి యాజమాన్యానికి ఉత్తర్వులు జారీ



చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సభలో విశిష్ట అతిథులుగా ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, పి. ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, రాంశెట్టి నరేందర్ పాల్గొని సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రసంగించారు. అలాగే మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ నగర మేయర్ ధర్నీ మధుకర్, డిప్యూటీ మేయర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఈ సభలో సభలో పాల్గొన్నారు. మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లు, నగర మేయర్, డిప్యూటీ మేయర్‌లకు ఐఎన్‌టీయూసీ నాయకులు పూలబొకె లతో ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. అలాగే ఆర్కే ఎన్‌టీ గనిలో విశిష్ట సేవలందించి ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకుడు ఐరెడ్డి తిరుపతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్నీ మధుకర్ మాట్లాడుతూ, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించడంలో జనక్ ప్రసాద్ నేతృత్వంలోని ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిం చారని అన్నారు. తమకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించిన సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీతో పాటు ఐఎన్‌టీయూసీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగుతూ కార్మికులకు మరింత సహాయం అందిస్తామని చెప్పారు.

మహాసభ తీర్మానాలు..

మహాసభ సందర్భంగా కింది తీర్మానాలను ఆమోదించారు: రిటైర్డ్ కార్మికుల సిపిఆర్ ఎం ఎస్ మెడికల్ కార్డును 8 లక్షల పరిమితి లేకుండా అన్ని రకాల అనారోగ్యాలకు అన్‌లిమిటెడ్ వైద్యం కల్పించాలి. కనీస పెన్షన్ 10 వేలు గా నిర్ణయించి, డీఏకు అనుగుణంగా పెంపు కల్పించాలి.



టన్ను బొగ్గుకు 20 బదులుగా 3 శాతం పెన్షన్ మొత్తానికి చెల్లించాలి. గ్రాట్యుటీని ప్రస్తుత 20 లక్షల నుంచి 25 లక్షలకు పెంచి, డీఏతో ముడిపె ట్టకుండా భేషరతుగా చెల్లించాలని తీర్మానం చేశారు. కేంద్ర ఉపాధ్యక్షులు గరిగె స్వామి వందన సమర్పణ చేశారు. సభకు హాజరైన ముఖ్య అతిథులు, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు, పిట్ కమిటీ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలకు సభ విజయవంతం చేసినందుకు సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు

## మాజీ రైల్వేమంత్రి ముకుల్ రాయ్ మృతి

మొదటిపేజీ తరువాయి..

రాయ్ కొన్ని రోజుల క్రితం కోమాలో ఉన్నారు. మృతదేహాన్ని ఆయన నివాసానికి తీసుకెళ్లి, అంత్యక్రియలు నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా ముకుల్ రాయ్ ఆసుపత్రిలో, ఆయన నివాసంలో చికిత్స పొందుతున్నారు. తెలిసిన ముఖాలను కూడా ఆయన గుర్తించే సామర్థ్యాన్ని కోల్పోయారు. ఆయన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సన్నిహితుడు. ఆయన 2017లో బిజెపిలో చేరారు. ముకుల్ రాజీనామా తర్వాత, తృణమూల్ నుండి అనేక ఫిరాయింపులు జరిగాయి.

# హైదరాబాద్ కు మరో గ్లోబల్ సంస్థ..

మొదటిపేజీ తరువాయి..

ఎకోసిస్టమ్ అభివృద్ధి దిశగా కృషి కొనసాగుతోందని తెలిపారు. హార్ట్ ఫోర్డ్ వంటి రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన సంస్థ హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ విస్తరణలో భాగంగా ఎంచుకోవడం నగర ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ, రిస్క్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో కీలక అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. నగరంలో ఇప్పటికే



400కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు సేవలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. మారియట్, మెక్‌డొనాల్డ్స్, యూబీఎస్, వాన్‌గార్డ్, ఎలీ లిల్లీ, హెచ్‌సీఏ హెల్త్‌కేర్, సిటిజన్స్ బ్యాంక్ వంటి సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఈ కేంద్రం యూఎస్‌లోని హార్ట్ ఫోర్డ్ టెక్నాలజీ సెంటర్లతో అనుసంధానంగా పని చేస్తూ ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ అభివృద్ధిపై దృష్టి సారించనుంది. తెలంగాణలో పారదర్శక పాలన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సంస్కరణలు, ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు అంతర్జాతీయ సంస్థలను ఆకర్షిస్తున్నాయని మంత్రి వివరించారు.

# తిక్క కుదిరింది

మొదటిపేజీ తరువాయి..

నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం–1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉ న్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు



భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ ప్రక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4–10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

## గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

మొదటిపేజీ తరువాయి..

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.. సచివాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు కోసం తమ మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్‌లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలో చర్చించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు భూసేకరణ, పనుల వేగవంతంపై ఎలా ముందుకు వెళ్లాలో చర్చించామన్నారు. భూసేకరణ విషయంలో హామీ



ఇచ్చామని తెలిపారు. సంబంధిత నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు సుప్రీంకోర్టులో ఈ ప్రాజెక్టు కేసు విచారణ ఉందని ప్రస్తావించారు. సర్వోన్నత న్యాయస్థానంలో ఎన్వీరాన్‌మెంట్ కేసు గెలుస్తామనే విశ్వాసం తమకుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును అన్ని విధాలుగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండలో డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

నల్లగొండ,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి): అక్రిడిటేషన్ల విషయంలో డెస్క్ జర్నలిస్టులకు చాలా అన్యాయం జరుగుతోందని, అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య పెంచి అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డెస్క్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) ఆధ్వర్యంలో సోమవారం వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టులు సోమవారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించారని, గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి, ఎడిషన్ సెంటర్‌లో 8 మంది డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వగా ప్రస్తుతం కేవలం ఎడిషన్ సెంటర్‌కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టారని, ఈ నిబంధన వల్ల చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రిడిటేషన్లకు దూరం అవుతున్నారని మండిపడ్డారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967